Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 281 విశాఖపట్నం, 27 ఆగస్టు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వలంటీర్లు కొనసాగుతారు : సీఎం

ఏపీలో వలంటీర్ల వ్యవస్థపై ఎట్టకేలకు సర్కారుక్లారిటీ ఇచ్చింది. వలంటీర్లను వదులుకునేది లేదని స్పష్టం చేసింది. అంతేకాదు.. వారికి బకాయి ఉన్న గౌరవ వేతనాలను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ముందు తీవ్ర వివాదం గా మారిన వలంటీర్ల వ్యవహారం.. కేంద్ర ఎన్నికల సంఘం వరకు చేరింది. ఎన్నికల్లో వారిని పక్కన పెట్టిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలోనే వలంటీర్లను తొలగిస్తారని.. చంద్రబాబుకు ఓటేస్తే.. వలంటీర్ వ్యవస్థనే తీసేస్తారని వైసీపీ ప్రచారం చేసింది. దీనికి కౌంటర్‌గా చంద్రబాబు.. తాము వలంటీర్లను కొనసాగిస్తామని అన్నారు. అంతేకాదు.. వారికి ఇస్తున్న రూ.5 వేల స్థానంలో



రూ.10 వేలు ఇస్తామన్నారు.

దీంతో ఎన్నికల సమయంలో గేమ్ మొత్తం ఛేంజ్ అయిపోయింది. కూటమి సర్కారు కొలువుదీరింది. అయితే.. రెండు మాసాలై నా కూడా వలంటీర్ల విషయాన్ని సర్కారు పట్టించుకోలేదు. అంతేకాదు.. ప్రతి నెలా 1న ఇంటింటికీ పంచే పింఛన్లను కూడా వలంటీర్లు లేకుండానే గత రెండు మాసాలుగా పంపిణీ చేస్తున్నారు.

ఇక, ఇతరవిధులకు కూడా వారిని దూరంగా ఉంచారు. దీంతో తెరవెను వలంటీర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పరిస్థితి ఏంటని నిలదీస్తున్నారు. ఇదేసమయం లో ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి కూడా సన్నద్ధమవుతున్నారు. దీనికి కమ్యూనిస్టు పార్టీలు కూడా మద్దతు తెలిపేందుకు రెడీ అయ్యాయి.

ఈ పరిణామాల క్రమంలో తాజాగా సర్కారు ప్రకటన విడుదల చేసింది. వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని.. వారికి ఇస్తామన్న రూ.10 వేల ను కూడా ఇస్తామని తెలిపింది. వలంటీర్లలో నైపుణ్యాలను పెంచి మరో రూపంలో వారి సేవలు

(మిగతా 2లో)

## సబ్బవరం సమీపంలో 912 కేజీలు గంజాయి స్వాధీనం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని సబ్బవరం మండలం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కురాబడిన సమాచారం మేరకు ఎస్సై ఆర్ ధనంజయ సిబ్బందితో సబ్బవరం నుండి కొత్తవలస వెళ్లే మార్గంలో గుల్లేపల్లి జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా లారీలో 912 కేజీల గంజాయి పట్టుబడిందని దీని విలువ 45 లక్షల 60,000 ఉంటుందని



పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ దీపిక మాట్లాడుతూ ఈ కేసులో ఇద్దరు నిందితులు పట్టు బడ్డారని మరో ఐదుగురు నిందితులు

(మిగతా 2లో)

## ఏయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య ఇ.ఎన్. ధనుంజయ రావు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా జియాలజీ విభాగం ఆచార్యులు ఇ.ఎన్ ధనుంజయ రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. ఏయూ రెక్టార్‌గా ఆచార్య ఎన్.కిషోర్ బాబు, అకడమిక్ ఎఫైర్స్ డీన్‌గా ఆచార్య కె.ఈశ్వర్ కుమార్, ఇంటర్నేషనల్ ఎఫైర్స్ డీన్‌గా ఆచార్య చల్లా రామకృష్ణ, సీడీసీ డీన్‌గా ఆచార్య టి.వి కృష్ణ, స్టూడెంట్ ఎఫైర్స్ ఇంచార్జి డీన్‌గా డాక్టర్ జి.రాంబాబు, ఏఇఆర్‌సి గౌరవ డైరెక్టర్‌గా డాక్టర్ బి.లిల్లీ గ్రేస్, కంప్యూటర్ సెంటర్ అసోసియేట్ డీన్‌గా డాక్టర్ కె.వెంకట రమణ, స్టూడెంట్ ఎఫైర్స్ అసోసియేట్ డీన్‌లుగా డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, డాక్టర్ ఎస్.హరనాథ్,గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్‌గా డి.రామారావు, ఐఏఎస్ఈ ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా డాక్టర్ డి.నాగ రాజ కుమారిలు నియమితులయ్యారు.

**పదవీ బాధ్యతల స్వీకరణ....**

ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను వర్సిటీ ఆచార్యులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఆచార్య ధనుంజయ రావు ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్‌గా సుదీర్ఘ కాలం నుంచి సేవలు అందిస్తున్నారు. విభిన్న దేశాలకు చెందిన విద్యార్థులు ఏయూలో ఉన్నత విద్యను అభ్యసించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవడం, జాతీయ స్థాయిలో ఏయూ ఇమేజ్ పెంపొందించడంలో ఆయన చేసిన కృషి ఎంతో ప్రత్యేకం. ఆచార్య ధనుంజయ రావు ప్రత్యేక చొరవతో ఏయూ వెయ్యి మందికిపైగా విదేశీ విద్యార్థులకు స్థానం కల్పించడం సాధ్యపడింది.

ఆచార్య ధనుంజయ రావు గతంలో ఆదికవి



నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, ఇంచార్జి వీసీగా సైతం సమర్థసేవలు అందించారు. అందరిని కలుపుకుంటూ, చిరునవ్వుతో సేవలు అందించడం ఆయన ప్రత్యేకత. ఆచార్య ధనుంజయ రావు జియాలజీ విభాగం ఆచార్యునిగా మూడు దశాబ్దాలకు పైగా సేవలు అందిస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, ఓఎన్‌జీసీ, డిఎస్‌టికి సంబంధించిన విభిన్న ప్రాజెక్టులను ఆయన

(మిగతా 2లో)

## యూపీఐ తరహాలో యూఎల్ఐ..

### ఇక రుణాలు తీసుకోవడం సులభం

యూపీఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్తతరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్‌ను జాతీయస్థాయిలో త్వరలో లాంచ్ చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బీఐ.. అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది.

"డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యూపీఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో.. రుణ వితరణలో యూఎల్ఐ కూడా అదే పాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోంది" అని ఆర్‌బీఐ


శక్తికాంత దాస్

గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు.

భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యూఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద

(మిగతా 2లో)

## గురువారం నోవాటెల్‌లో ఆర్థిక వ్యవస్థపై సదస్సు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 29వ తేదీన జరగనున్న ఆర్థిక వ్యవస్థ - అమలు విధానం సదస్సు ను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. గురువారం నొవాటెల్ లో జరగనున్న సదస్సు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, ఆర్డిఓ డి.హుస్సేన్ సాహెబ్ లతో కలిసి సోమవారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు. హెూటల్లోని పరిస్థితులను గమనించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సుకు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు, ప్రతినిధులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్నందున ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండరాదని అధికారు



లను ఆదేశించారు. అలాగే వారికి కేటాయించే వసతి, భోజనం, రవాణా సదుపాయాలు పక్కాగా ఉండాలని తెలిపారు. సదస్సు ముందు రోజు నుంచి సదస్సు ముగిసే వరకు ఎక్కడా ఏ సమస్య తలెత్తకుండా చూడాలని చెప్పారు. జీవీఎంసీ, రెవెన్యూ,పోలీస్,ఈపీడీసీఎల్, వైద్య తదితర విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

(మిగతా 2లో)

## మిజోరం గవర్నర్‌కు నిమ్మరాజు సత్కారం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశంలో ఓవైపు సోషల్ మీడియా దూసుకెళ్తుండగా, మరోవైపు సమస్యలతో పత్రికా రంగం కునారిల్లుతోందని, ప్రభుత్వాలే సహకరించి ఆదుకోవాలని సీనియర్ జర్నలిస్ట్, ఎపియుడబ్ల్యుజె ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి (1990-2001) నిమ్మరాజు చలపతిరావు కోరారు. రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన పత్రికా రంగ పూర్వవైభవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిచ్చేలా సహకరించాలని మిజోరం గవర్నర్ డా. కంభంపాటి హరిబాబుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విశాఖలో డా. కంభంపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. టెలికాం రంగానికి మహర్దశ, దేశాభివృద్ధిలో మీడియా పాత్ర, తదితర అంశాలు వీరి మధ్య ప్రస్తావనకు వచ్చాయి.

డా. కంభంపాటి స్వగ్రామమైన ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో ఐదేళ్లు భాషా ప్రవీణ కోర్సు చదవటం తన అదృష్టమని నిమ్మరాజు అన్నారు. ఆపై హైదరాబాదులో ఏడాది పాటు తెలుగు పండిట్ కోర్సు పూర్తి చేసి, ఆంధ్రపత్రికలో తెనాలి విలేకరిగా చేరినట్లు గుర్తుచేసుకున్నారు. తరువాత ఉలవపాడు సమితి మొగిలిచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగం రాగా, ఆంధ్రపత్రిక ప్రకాశం జిల్లా ప్రత్యేక ప్రతినిధిగా వుంటూనే 18 నెలల పాటు పాఠశాలలో పనిచేసినట్లు తెలిపారు. జర్నలిజంపై మక్కువతో ప్రభుత్వ



ఉద్యోగానికి రాజీనామా చేసి, గుంటూరులో బ్యూరో చీఫ్ గా చేరినట్లు గుర్తుచేశారు. జర్నలిజానికే తన జీవితం అంకితమని నిమ్మరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పిఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన

9347052341 : వాట్సాప్




ఏ బి ఎన్ లో ఎం. ఎస్ .ఎల్ వారి
ఇంటర్వ్యూ చూసి
9347052341కి, ఫోన్ చేసి, పి
ఎం సూర్య ఘర్ బిజిలీ యోజన 5 కి
వాట్, 'ఎం ఎస్ ఎల్ ' సోలార్
వారిచే చేయించి
ఆనందంగావున్నాము..

వై. రమేష్ బాబు
రిటైర్డ్ ఏజీఎం వైజాగ్ స్టీల్ ప్లాంట్

## సెప్టెంబరు 10న వయోవృద్ధుల మీట్, గ్రీట్ అండ్ ట్రీట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సెప్టెంబరు 10వ తేదీన నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వయోవృద్ధుల ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నట్లు వీడీఎస్‌సీడబ్ల్యూఏ సెక్రటరీ జనరల్ డాక్టర్ పి.కె.జోష్ తెలియజేశారు. సెప్టెంబరు 10వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు అల్పాహారంతో కార్యక్రమం మొదలవుతుందని, మధ్యాహ్న భోజనం, సాయంత్రం టీ, అనంతరం కార్యక్రమం ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి సుచికరమైన శాఖాహారం, ఆటపాటలకు అవకాశం కల్పిస్తున్నట్లు డాక్టర్ జోష్ తెలిపారు. ప్రఖ్యాత మెజీషియన్ రవిశంకర్ బృందంచే మ్యాజిక్ షో మరియు వినోదం ఉంటుందని, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ వ్యవస్థాపకులు ముత్య సుబ్రహ్మణ్యం బృందంచే కామెడీ స్కిట్లు ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు. పాల్గొనదలచిన వారు మొబైల్ నెంబరు 94401 56638 సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ జోష్ కోరారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## వలంటీర్లు కొనసాగుతారు : సీఎం

వినియోగించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

సాంకేతిక కారణాలవల్ల ఏపీలో రెండు నెలల నుంచి వాలంటీర్లకు వేతనం చెల్లించడంలేదని, ఆ బకాయిల్ని వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖకు నివేదిక పంపించినట్లు గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయాల శాఖ సంచాలకులు ఎం.శివప్రసాద్ వెల్లడించారు. దీంతో వలంటీర్ల సమస్య పరిష్కారం అయినట్టేనని భావిస్తున్నారు.

అయితే.. ఎన్నికల సమయంలో లక్ష మంది వలంటీర్లు తమ తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వారి పరిస్థితి మాత్రం అగమ్య గోచరంగా మారింది. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని..అప్పట్లో వైసీపీ నాయకుల మాటలు విని పొరపాటు చేశామని.. మంత్రులకు, అధికారులకు, కలెక్టర్లకు కూడా.. అప్పట్లో రాజీనామాలు చేసిన వలంటీర్లు పెద్ద ఎత్తున వినతులు ఇచ్చారు. దీంతో తమతో రాజీనామాలు చేయించిన వారిపై కేసులు పెట్టాలని పలువురు మంత్రులు సూచించారు. ఈ క్రమంలో వారు అలానే చేశారు. మరి ఇప్పుడు వీరిని ఏం చేస్తారనేది చూడాలి.

## సబ్బవరం సమీపంలో 912 కేజీలు గంజాయి స్వాధీనం

పరారిలో ఉన్నారని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా దారులు లారీలో క్యాబిన్ లో డ్రైవర్ సీటు వెనక భాగంలో ప్రత్యేక అరలు తయారు చేయించి గంజాయి ప్యాకెట్లను అమరచి పెట్టారన్నారు. వంద రోజుల్లో గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా అధికారులను అభినందించి ఎస్పీ దీపిక రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి డి ఎస్ పి బి. అప్పారావు, పరవాడ డి.ఎస్.పి కెవి సత్యనారాయణ సబ్బవరం సీఐ ఎన్నింటి రమణ ఎస్సై ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య ఇ.ఎన్. ధనుంజయ రావు

నిర్వహించారు. సుదీర్ఘ బోధన, పరిపాలన అనుభవం కలిగిన వ్యక్తి ఆచార్య ధనుంజయ రావు వర్సిటీని మరింత పటిష్టం చేయడంలో కీలకంగా నిలవనున్నారు.

**రెక్టార్‌గా కిషోర్ బాబు....**

ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు ఎస్.కిషోర్ బాబు రెక్టార్‌గా నియమితుల య్యారు. ఆయన 30 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్నారు. ఏయూ అకడమిక్ డీన్‌గా, రిజిస్ట్రార్‌గా, రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా గతంలో పనిచేసారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఏపి ఐసెట్‌కన్వీనర్‌గా సైతం పనిచేసారు.ఆయన పర్యవేక్షణలో 36 మంది పిహెచ్‌డిలు అందుకున్నారు. ఆచార్య కిషోర్ బాబు 11 పుస్తకాలను రచించారు, 60 కిపైగా పరిశోధన పత్రాలను వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. ఐఎస్‌టిడి నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా ఉన్నారు.

## యూపీఐ తరహాలో యూఎల్ఐ..

ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు.

## గురువారం నోవాటెల్‌లో ఆర్థిక వ్యవస్థపై సదస్సు

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, ఆర్డిఓ డి. హుస్సేన్ సాహెబ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తప్పిన ప్రమాదం





**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో విద్యుత్ మరమ్మతులు నిర్వహిస్తుండగా గ్రామ పంచాయితీ విద్యుత్ సహాయకుడు గుల్లేలి లక్ష్మణరావు విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగడంతో విద్యుత్ సహాయకుడు లక్ష్మణరావుకు రెండు చేతులు, ముఖానికి గాయాలయ్యాయి. దీంతో ఏ పని చేసుకోవడానికి అవకాశం లేకుండా చేతులు కాలాయని బాధితుడు లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశాడు. మంటలు చెలరేగడంతో పాటు, దట్టంగా పొగ కమ్ముకోవడంతో ఆస్పత్రి సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఆసుపత్రి అంతా పొగ కమ్ముకోవడంతో ప్రమాదం సంభవిస్తుందని భావించిన బాలింతలు, రోగులు ఆసుపత్రిలో ఏమి జరుగుతుందోనని భయంతో పరుగులు తీశారు. విద్యుత్ మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న విద్యుత్తు సహాయకుడు గుల్లేలి లక్ష్మణరావు తీవ్రంగా గాయపడ్డారు. విద్యుత్ షాక్ కు గురైన లక్ష్మణరావుకు స్థానిక ఆసుపత్రి వైద్యాధికారులు ప్రథమ చికిత్స అందించారు. బ్రిటీష్ కాలం నాటి ఆసుపత్రి కావడంతో ప్రతిసారి విద్యుత్ మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో మరమ్మతులకు గురైన విద్యుత్తును మరమ్మత్తులు చేస్తూ విద్యుత్ సహాయకులు ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయిన ప్రదేశానికి సమీపంలోనే నవజాత శిశువుల వార్డు ఉంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే నవజాత శిశువుల వార్డులోని శిశువులతో పాటు బాలింతలు సహాయకులు ప్రమాదానికి గురైయ్యే అవకాశాలు లేకపోలేదని ఈ ప్రాంతీయులు, ఆసుపత్రి రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లద్దాఖ్ ప్రాంతంలో కొత్తగా 5 జిల్లాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించిన ఎమ్ హెచ్ఎ

**విజయవాడ, (పీఐబీ):** అభివృద్ధి చెందిన, సమృద్ధమైన లద్దాఖ్ ను ఆవిష్కరించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా, ఆ కేంద్రపాలిత ప్రాంతంలో కొత్తగా అయిదు జిల్లాలను ఏర్పాటు చేయాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్‌హెచ్ఎ) నిర్ణయించింది.

హోం-సహకార శాఖల కేంద్ర మంత్రి శ్రీ అమిత్ షా ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఎక్స్' వేదికలో తెలిపారు. ఈ నిర్ణయంతో ఏర్పాటయ్యే అయిదు జిల్లాలు.. జాంస్కర్, ద్రాస్, శామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ లు.. నలుమూలలా పరిపాలనను పరిపుష్టం చేయడం ద్వారా ప్రజలకు ఉద్దేశించిన ప్రయోజనాలను వారి ముంగిళ్లకు తీసుకు పోతాయని కేంద్ర మంత్రి అన్నారు. ఈ అయిదు జిల్లాల ఏర్పాటుతో లద్దాఖ్ లో లేహ్, కార్గిల్ సహా మొత్తం ఏడు జిల్లాలు ఉనికిలోకి వస్తాయి.

విస్తీర్ణం పరంగా చూసినప్పుడు లద్దాఖ్ చాలా విశాలమైన కేంద్రపాలిత ప్రాంతం. ప్రస్తుతం లద్దాఖ్ లో రెండు జిల్లాలు ఉన్నాయి. వాటి పేర్లు లేహ్, కార్గిల్ లు. ఈ ప్రాంతం దేశంలో జన సంఖ్య చాలా తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఒకటి. అత్యంత కఠినమై, చేరుకోవడానికి దుర్గమ ప్రాంతం కావడంతో ప్రస్తుతం జిల్లా పాలన యంత్రాంగం క్షేత్రస్థాయికి చేరుకోవాలంటే అనేక కష్టాలను ఎదుర్కొంటోంది. ఈ జిల్లాలను ఏర్పాటు చేసిన తరువాత, ఇక కేంద్ర ప్రభుత్వం, లద్దాఖ్ పాలన యంత్రాంగాల ప్రజా సంక్షేమ పథకాలు అన్నీ ప్రజల చెంతకు ఇట్టే చేరుకోవడం సాధ్యపడడంతో పాటు ఆ పథకాల తో మరింత ఎక్కువ మంది లాభపడడానికి మార్గం సుగమం అవుతుంది. హోం వ్యవహారాల శాఖ (ఎమ్‌హెచ్ఎ) తీసుకున్న ఈ నిర్ణయం లద్దాఖ్ సర్వతోముఖ అభివృద్ధికి చాలా ఉపయోగకరం కానుంది.

కొత్తగా అయిదు జిల్లాలను ఏర్పాటు చేయడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ "సూత్ర రీత్యా ఆమోదాన్ని" ఇవ్వడంతో పాటు, నూతన జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన వివిధ దశలను.. ఉదాహరణకు జిల్లా ప్రధాన కేంద్రం, సరిహద్దులు, స్వరూపం, పదవులతో పాటు, జిల్లా ఏర్పాటుకు సంబంధించిన మరే ఇతర అంశాలు అయినా గాని.. అంచనా వేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిందంటూ లద్దాఖ్ పాలన యంత్రాంగానికి సూచించింది. ఈ అంశాలతో కమిటీ తన నివేదికను మూడు నెలల లోపల సమర్పించాలని హోం మంత్రిత్వ శాఖ కోరింది. ఆ కమిటీ నివేదికను అందుకొన్న తరువాత నివేదికలోని అంశాల ఆధారంగా నూతన జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన తుది ప్రతిపాదనను తదుపరి చర్యల కోసం హోం మంత్రిత్వ శాఖకు కేంద్రపాలిత లద్దాఖ్ ప్రాంతం పంపనుంది.

లద్దాఖ్ ప్రజలకు విస్తృత అవకాశాలను అందించడానికి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తి స్థాయి నిబద్ధతతో పనిచేస్తోంది.

# కోల్ కత్తా వైద్యురాలి హత్యోదంతంపై వెల్లువెత్తిన నిరసన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కోల్ కత్తా లోని జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన పట్ల నిరసన వ్యక్తం చేస్తూ 95 వార్డు పరిధి పురుషోత్తపురంలోని హెచ్ బి కాలనీ కంఫర్ట్ హోమ్స్ నివాసితులు సంఘీభావంగా ఉద్యమించారు. మహిళ వైద్యులకు కల్పించవలసిన రక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని... ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని నివాసితులు సంక్షేమ సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు వి రామకృష్ణ, ఎం సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ పార్క్ లో కొవ్వొత్తులతో నివాళు లర్పించి అనంతరం రహదారి గుండా ర్యాలీ సాగించారు.

ఈసి సభ్యులు ఎమ్మెస్ శ్రీనివాస్, ఎల్ సూర్య భాస్కర్ ప్రభృతులు వెంట రాగా అసంఖ్యాకంగా చిన్నారులు, మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొని అత్యాచారాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్లకార్డులు, నినాదాలతో హోరెత్తించారు.

# మెంఫిస్ లో నేషనల్ సివిల్ రైట్స్ మ్యూజియంను సందర్శించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్



రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ టెన్నెసీలోని మెంఫిస్ లో ఉన్న నేషనల్ సివిల్ రైట్స్ మ్యూజియంను సందర్శించారు. అనంతరం ప్రవాస భారతీయులతో సంభాషించారు. 17వ శతాబ్దం నుంచి నేటి వరకు అమెరికాలో పౌర హక్కుల సాధనకు జరిగిన ఉద్యమాల చరిత్రను నేషనల్ సివిల్ రైట్స్ మ్యూజియం తెలియజేస్తుంది. 1968లో మార్టిన్ లూథర్ కింగ్ హత్యకు గురైన ప్రదేశంలో దీనిని నిర్మించారు. మహాత్మాగాంధీ సాగించిన అహింసాయుత పోరాట స్ఫూర్తి చాటి చెప్పేలా ఆయన ప్రతిమను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు.

మెంఫిస్, అట్లాంటా, నాష్ విల్లే పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయులతో శ్రీ రాజ్ నాథ్ సింగ్ ముచ్చటించారు. సామాజిక, ఆర్థిక, సైన్స్ రంగాల్లో వారు సాధించిన విజయాలు, చేస్తున్న కృషిని ప్రశంసించారు. వారిని భారత్, అమెరికా మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలకు సజీవ వారధులుగా అభివర్ణించారు.

మహాత్మా గాంధీ 150 వ జయంతి సందర్భంగా నేషనల్ సివిల్ రైట్స్ మ్యూజియం సమీపంలో ఆయన విగ్రహాన్ని, 'గాంధీ వే' పేరుతో రెండు స్ట్రీట్ సిగ్నల్లు ఏర్పాటు చేయడంలో ప్రవాస భారతీయులు చేసిన కృషిని రక్షణ మంత్రి కొనియాడారు. ఆయన పర్యటనలో ఇదే చివరి కార్యక్రమం.

ఈ సందర్భంగా గత దశాబ్ద కాలంలో భారత్ ప్రగతి పరుగులు, ఉజ్వల భవిష్యత్తు గురించి శ్రీ రాజ్ నాథ్ సింగ్ ప్రధానంగా ప్రస్తావించారు.

# భీమిలిలో మదర్ తెరీషా జయంతి వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతరత్న మదర్ తెరీషా 114 వ జయంతి వేడుకలు భీమిలి లో సోమవారం జరిగాయి. స్థానిక సాగర తీరం వద్ద గల మదర్ తెరీషా పార్కు లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పేదలు, నిర్భాగ్యులు, రోగపీడితులు దీనుల పాలిట ఆశాకిరణం మదర్ తెరీషా అని ఆయన అన్నారు. ఆమె ప్రపంచ వ్యాప్తం గా ఎన్నో సేవాక్రమాలను నిర్వహించి ఆదర్శనీయులు అయ్యారని ఆయన కొనియాడారు. కార్యక్రమం లోటీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, మురళీ, గురునాథ్ నర్సింగరావు, పోతురాజు ఎల్లాజీ సుందరరావు వంశీ, యానాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | మంగళవారం 27-08-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, వర్షరుతువు<br>శ్రావణ మాసం |
| తిథి | : బ. అష్టమి ఉ. 06.43 |
| నక్షత్రం | : రోహిణి రా. 08.39 |
| వర్జ్యం | : ప. 12.59 ల 02.31 |

# నేడు కవిత బెయిల్ పిటిషన్‌పై కోర్టులో విచారణ



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కవిత తరపున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. నేడు కోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు ఢిల్లీ వెళు తున్నారు.

జైల్లో ఉన్న కవిత ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. ఆమెను ఈ నెల 22న ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. భర్త అనిల్ సమక్షంలో పరీక్షలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు జైలుకు తరలించారు. అంతకుముందు, జూలై 16న తొలిసారి అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రిలో చికిత్స అందించారు.

# పార్టీ సభ్యత్వాల నమోదును వేగవంతం చేయాలి - బీజేపీ మహిళా మోర్చా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి వాడ, పల్లెలోనూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను వేగవంతం చేయాలని బీజేపీసభ్యత్వ ప్రముఖ్, మహిళా మోర్చా విశాఖ జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత కోరారు.స్థానిక తగరపువలస పరిధి 2 వ డివిజన్ పార్టీ కార్యాలయం లో సోమవారం కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు డి పురందేశ్వరిపిలుపు మేరకు రాష్ట్రం లో పార్టీ అభివృద్ధికోసం ప్రతి పల్లె, వార్డుల్లో పార్టీ సభ్యత్వల నమోదును వేగవంతం చేస్తున్నామని, ప్రతి కార్యకర్త కనీసం 100సభ్యత్వాలను పూర్తి చేయాలని ఆమె కోరారు. పార్టీ తగరపువలస శాఖ అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశం లో పార్టీ ప్రధాన కార్యదర్శి పి విజయ, గుజ్జు రాము, జి నర్సుభాయి, ఎస్ వెంకటరెడ్డి, త్రినాథ్ రెడ్డి , సాధురావు, సుబ్రహ్మణ్యం, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం టి నగరపాలెం పరిధి గొల్ల వీధి స్వామి వారి ఆలయం లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. గ్రామం లో గల స్వామి వారి ఆలయం లో అర్చకులు పెంట వెంకట రమణ శర్మ రాధాకృష్ణులకు పంచామృతాభిషేకం, సుగంధ ద్రావ్యాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో ఉట్టికొట్టు సంబరం అత్యంత వేడుకగా జరిగింది

మధ్యాహ్నాం ఆలయం లో భజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా పరిసర గ్రామాల ప్రజలు ఆలయాకు వచ్చి రాధాకృష్ణులను దర్శించుకొని తరించారు. కార్యక్రమం పలువురు పాల్గొన్నారు.

# ఈవీఎంల తనిఖీ



విజయనగరం: నెల్లిమర్ల ఈవీఎం గోదాములో

గజపతినగరం నియోజకవర్గానికి చెందిన ఈవీఎంల తనిఖీ ప్రక్రియను సోమవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఎన్నికల కమిషన్ కు చేసిన ఫిర్యాదు మేరకు, ఈవీఎంలను ర్యాండంగా తనిఖీ చేయాలని ఈసిఐ ఆదేశించింది. ఈ మేరకు గోడౌన్లోని ఎంపిక చేసిన ఈవీఎంలను భెల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, అప్పల నరసయ్య ఏజెంట్ సమక్షంలో తనిఖీ చేశారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డిఆర్ఓ ఎస్.డి.అనిత పరిశీలించగా, ఈవిఎం నోడల్ ఆఫీసర్ బి.ఉమాశంకర్, తనిఖీ ప్రక్రియ సూపర్వైజర్ జోసెఫ్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వి-శాఖ సమాచారమ్

మంగళవారం 27-08-2024

## శ్రీకృష్ణుడు చూపిన దారిలో..

'నీకెవరు ఆదర్శం?' ఈ ప్రశ్న తరచూ స్నేహితుల నుంచి ఎదురవుతూ ఉంటుంది. జవాబుగా తల్లిదండ్రులు, గురువు, ఇష్టదైవం పేరు చెబుతారని ఊహిస్తారు. స్నేహితుల ఊహ నిజమని భావించడంలో తప్పేమీ లేదు. జీవితంలో తల్లిదండ్రులు, గురువు, దేవుని కన్నా ఆదర్శం మరెవరుంటారు? అందుకే 'మాతృమాన్ పితృమాన్ ఆచార్యవాన్ పురుషోవేద' అని చెబుతుంది శతపథ బ్రాహ్మణం. తల్లిదండ్రులు, గురువు సముచిత రీతిలో జ్ఞాన, విజ్ఞానాలు అందించినప్పుడే మనుష్య నిర్మాణం చక్కగా జరుగుతుందని ఆ మాటలకు అర్థం.

గాయత్రీ మంత్రంలోని 'భర్గో దేవస్య ధీమహి' అనే వాక్యాన్ని గమనిస్తే భగవంతుని స్వరూపం వెల్లడవుతుంది. నిర్గుణుడు, నిర్వికారుడు, దోషరహితుడైన భగవంతుడే భర్గుడు. అతడు ధారణశక్తి కలిగిన మా బుద్ధిని ప్రేరేపించుగాక అని భావం. ఇక్కడ మనం దివ్య గుణాలు అనగా, సృష్టి రచనతో పాటు పోషించుట, రక్షించుట అనే సుగుణాలు కలిగిన దేవుణ్ని ఆదర్శంగా తీసుకుంటున్నామని గ్రహించాలి. ముఖ్యంగా భగవంతుడు సత్వం, రజస్సు, తమస్సు అనే ప్రకృతి గుణాలకు కట్టుబడనివాడు. అట్లే మనో వికారాలుగా భావించే శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలకు దూరంగా ఉన్నవాడు. రాగద్వేషాలకు అతీతుడు. అలాంటి భగవంతుడే మాకు ఆదర్శం కనుక ఆయనే మమ్మల్ని మంచి మార్గంలో నడిపించాలని అనుకోవడం మానవుడి కర్తవ్యం.

లోకంలో అందరూ ఆదర్శ పురుషులు కాకపోవచ్చు. కానీ, ఎవరు ఆదర్శ పురుషులో వారే మనకు ప్రమాణంగా నిలుస్తారు. ఒక్కసారి భగవద్గీతను అవలోకిస్తే.. లోకం శ్రేష్ఠ పురుషుడినే ఆదర్శంగా తీసుకుంటుందని, శ్రేష్ఠుడు దేన్ని ఆచరిస్తాడో దాన్నే ఆచరిస్తుందని, దేన్ని ప్రమాణంగా తీసుకుంటాడో దాన్నే ప్రమాణంగా తీసుకుంటుందని శ్రీకృష్ణుడే స్వయంగా ప్రకటించాడు. మనకు జగద్గురువైన శ్రీకృష్ణుని కంటే ఆదర్శ పురుషుడు మరొకడు లేడు. ఆయన యోగీశ్వరుడు, సమ దర్శనుడు, ద్వంద్వాతీతుడు. లాభనష్టాలను, మానవమానాలను సమానంగా లెక్కించినవాడు. నిరంతరం ఆసక్తి రహితుడై కర్తవ్య కర్మలను ఆచరించినవాడు, నిష్కామ కర్మయోగి, మహాజ్ఞాని. 'కర్మేంద్రియైః కర్మయోగమ్ అసక్తః స విశిష్యతే' (భగవద్గీత 3-7). ఫలాపేక్షలేనివాడై, ఇంద్రియాలను జయించి, నిష్కామ కర్మయోగాన్ని ఆచరించేవాడే శ్రేష్ఠుడని కృష్ణుడు చెప్పిన మాటలు గమనింపదగ్గవి.

శ్రీకృష్ణుడు ఎన్నడూ కర్మయోగం నుంచి వైదొలగలేదు. పాండవ పక్షపాతి అనే ముద్ర తలదాల్చినప్పటికీ ఆయన ఎప్పుడూ ధర్మపథం నుంచి తప్పుకోలేదు. యుద్ధం క్షత్రియ కర్మ కనుక, దాన్ని ధర్మంగా లెక్కించి యుద్ధం చేయమని అర్జునుడికి ఉపదేశించాడు. తనకు ముల్లోకాల్లో చేయదగిన కర్మలేవీ లేనప్పటికీ, పొందదగిన ఫలాలు కనిపించనప్పటికీ తాను మాత్రం కర్మ యందే ప్రవర్తిస్తున్నానని చెప్పడం కృష్ణ భగవానునికే సరిపడింది.

భగవంతుడు చెప్పినది చేయుట మన కర్తవ్యము. ఆయన చేసినది చేయుటకు మనకు అనుమతి లేదు. ఆయనను అనుకరించుట అసాధ్యము. సర్వమునకు అధికారి అత్యంత శక్తిశాలి. విశ్వమంతా వ్యాపించిన పరమాత్మ. పద హారువేలమంది సతులతో ఏకకాలమున శయనించిన శ్రీకృష్ణ పరమాత్మ యొక్క వైభవమును, లీలను అవగాహన చేసుకొను జ్ఞానము అల్పులైన మానవులకు లేదు. అనన్యమైన భక్తి ప్రపత్తులలో సర్వశ్య శరణాగతి చేసిన భక్తులకు మాత్రమే ఆ అదృష్టము కలదు. శ్రీకృష్ణుని లీలలు నిగూఢము మరియు మహిమాన్వితము.

పవిత్ర జీవనమునకు మార్గము చూపు శ్రీ మద్భాగవతము నందు లీలామానుష విగ్రహ రూపుడైన శ్రీకృష్ణుని దివ్య చరి తము ఒక అమృతవాహిని. ఎవరికివారు అనుభవించిన గాని ఆ రసామృతము యొక్క రుచి అవగతము కాదు.

సూర్యోదయమునకు ముందుగానే నిదుర నుండి లేచెడి వాడు. బ్రహ్మీముహూర్తమున పారిజాత పుష్పముల మధుర సౌరభమును ఆస్వాదించు నందనవనములోని తుమ్మెదల ఝుంకారమును వినుచూ, సువాసనలను ఆఘ్రాణించుచూ మేల్కొనెడి వాడు శ్రీకృష్ణ పరమాత్మ. వెంటనే తన ముఖము, చేతులు, పాదములు శుద్ధ జలములతో శుభ్రము చేసుకొనెడి వాడు. తదుపరి ఆత్మధ్యానములో మునిగెడివాడు. బ్రహ్మీ ముహూర్తము అత్యంత మంగళప్రదమైనది. కానీ శ్రీకృష్ణుని పట్టమహిషులకు అది అంత ప్రీతివంతమైనది కాదు. వారు శ్రీకృష్ణుని విడిచి నిముషమైననూ ఉండలేకపోవుటయే దానికి కారణము.

ధ్యానము ముగించుకొని స్వచ్ఛమైన, పవిత్రమైన జలము లతో స్నానమాచరించెడివాడు. సచ్చిదానంద స్వరూపుడైన ఆయన అత్యంత సుందరమైన దుస్తులను ధరించి సర్వాలంక రణ భూషితుడై నిత్య వైదిక విధులను ఆచరించుటకు బయలు దేరును. యజ్ఞకుండములో హోమము చేయుట, గాయత్రిని మనమునందే జపించుట, సూర్యోదయ సమయమున సూర్యోపాసన చేయుట, గృహస్థుగా పితృదేవతలకు తర్పణ ములు విడుచుట మొదలైన విహిత కర్మలను ఆచరించెడివాడు. తరువాత బ్రాహ్మణులకు గోదానము చేసెడివాడు. ఆ గోదాన ము అత్యంత శోభాయమానముగా నుండెడిది. గోవులన్నీ సువర్ణ, రజత ఆభరణములతో అలంకృతమై యుండెడివి. గోబ్రాహ్మణ సంక్షేమమే ఆయన అభీష్టము. తదుపరి తన సమ స్త పరివారముతో సుగంధభరితుడై సర్వ దేవతాలయము లను సందర్శించెడివాడు. అప్పటికే ప్రజలు ఆయనకు మధుర ఫలములు, వివిధ పుష్పమాలలు, నానావిధ సుగంధ ద్రవ్య ములు మొదలైనవి రాశు లుగా అర్పింపగా వాటిని తిరిగి అంద రికీ పంచెడివాడు.

ఈవిధముగా ఉదయమున కార్యక్రమము ముగించునరికి రథసారథి దారుకుడు దివ్యరథమును సిద్ధముచేసి అంజలి ఘటించి నిలబడెడివాడు. సాత్యకి, ఉద్ధవుడు తోడు రాగా రథమునధిరోహించి పురవీధులలో పయనించుటకు వెడలెడి వాడు. అంతఃపుర హర్మ్యముల నుండి రాణులు తమ విలాస వంతమైన దృక్కులను సారించగా మందహాసముతో వాటిని ఆస్వాదించెడివాడు. పురవీధుల పర్యటించి తన కొలువు కూట మైన 'సుధర్మ'మును చేరెడివాడు. శ్రీకృష్ణుని సుధర్మమున ప్రవేశించిన వారికి ఆకలి, దప్పిక, దుఃఖము, మాయ, వార్ధక్యము, మృత్యువు అను ఆరు యాతనల నుండి విముక్తి కలిగెడిది.

సుధర్మమున మహోన్నతమైన సింహాసనముపై ఆసీనుడై దశదిశల ప్రకాశించెడివాడు. నర్తకీమణులు, విదూషకులు, గాయకులు వారివారి ప్రతిభను ప్రదర్శించెడివారు. నిత్యమూ మృదంగము, వీణ, వేణువు, వివిధ తాళములలో శ్రావ్యమైన సంగీతము మంగళప్రదమై మ్రోగుచుండెడిది. వేదపఠనము సమాంతరముగా సాగుచుండెడిది. నారదాది మహర్షులు సుధర్మమును సందర్శించెడివారు. ముల్లోకములలోని వివిధ విశేషములు, సమస్యలు నివేదించెడివారు.

ధర్మమునకు క్షయమును గూర్చు ప్రయత్నములను నిరో ధించుటకు తగిన కార్యాచరణను అమాత్యులతో గూడి రచిం చెడివాడు. ముఖ్య ఆంతరంగికునిగా ఉద్ధవుడు ఎల్లవేళలా సిద్ధ ముగా నుండెడివాడు. సాధారణ మానవునివలె ప్రవర్తించుచున్న మాధవుని గురించి ఉద్ధవునకు పూర్తిగా తెలుసును. భూత, భవిష్యత్, వర్త మానములకు అతీతుడని, సర్వమూ ఆయన కనుసన్నలయం దు నడయాడునని ఉద్ధవునకు తెలియుట ఒక రహస్యము. ద్వారక ఒక దివ్య ధామము. దేవాది దేవుడైన శ్రీకృష్ణుడు ఒక సామాన్య గృహస్థుగా ఉండెడివాడు. నిత్య నైమిత్తిక కర్మ లను ఆచరించవలసిన అవసరము లేకున్ననూ తన ప్రజలకు ఆదర్శమైయుండుటకు అన్నియూ నిర్వర్తించెడివాడు.

# ప్రతి మహిళా సభ్యురాలు ఆర్థికంగా ఎదగాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగపరచుకొని వారి జీవనోపాధి మెరుగుపరచుకొవాలని తద్వారా "లక్ పతి దీదీ"(లక్షాధికారైన మహిళా సోదరి)గా ఎదగాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి అకాంక్షించారు. మహారాష్ట్రలోని జల్గావ్ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన "లక్ పతి దీదీ" (లక్షాధికారులు) కార్యక్రమంలో ఆదివారం ఉదయం జీవీఎంసీ ఎస్సార్ శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్ హాల్ నుండి వర్చ్యువల్ విధానం లో అనకాపల్లి జిల్లా నుండి జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, డి.ఆర్.డి.ఎ. పీడీ శచీదేవి, ఇతర అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆర్థికంగా ఉత్తమ లక్ష్యాలను సాధించిన సభ్యులను డిఆర్ఓ, ఇతర అధికారుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి సర్టిఫికెట్లను అందజేశారు. 614 మంది స్వయం సహాయక సంఘ సభ్యులు గల 193 సంఘాల సహాయార్థం బ్యాంకు లింకేజి ద్వారా సమకూర్చిన రూ.2.11 కోట్ల విలువ గల మెగా చెక్కును సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మహిళా సభ్యులను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని, తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ లక్షాధికారులుగా ఎదగాలని, మరింత మందికి చేయూత ఇస్తూ ప్రగతి సాధించాలని సూచించారు. ఒక్కో మెట్టు ఎదుగుతూ లక్షలు సంపాదించే స్థాయికి ప్రతి మహిళా సభ్యురాలు ఎదగాలని, దానికి ప్రభుత్వం కల్పించే అన్ని అవశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మహిళల వ్యాపార అభివృద్ధి సాధించి తద్వారా వారి జీవనోపాధి మెరుగు పరచుకొనుటకు అనకాపల్లి జిల్లాలో మొత్తం 40,116 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉండగా 4,42,432 మంది సభ్యులు ఉన్నారని, జిల్లా నుంచి 67,863 మంది పొటెన్షియల్ లక్ పతి దీదీలను గుర్తించామని డి.ఆర్.డి.ఎ. పీడీ శచీదేవి తెలిపారు. వారందరినీ "లక్ పతి దిది" (లక్షాధికారైన మహిళా సోదరి)గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ., ఎపీడీ, పలువురు ఏపీఎంలు, ఏరియా కో ఆర్డినేటర్లు, సీఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ సురేంద్ర జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సురేంద్ర స్వగృహం వద్ద ఎంతో ఘనంగా ఆదివారం ఎంతో ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ , జనసేన పార్టీ నాయకులు బీమరశెట్టి రాంకీ బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి జగదీష్ , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, టిడిపి జిల్లా అధ్యక్షులు బొత్తులు తాతయ్య బాబు, ఎలమంచిలి టిడిపి ఇంచార్జ్ ప్రగాఢ నాగేశ్వరరావు, మాడుగుల టిడిపి ఇంచార్జ్ పి వి జి కుమార్ , ప్రత్యేక అతిథిగా చలనచిత్ర దర్శకులు నక్కిన త్రినాథ రావు విచ్చేశారు . కూటమి పార్టీ నాయకులు సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి, అతిథులందరూ మల్ల సురేంద్ర మొదటినుండి కల్మషం లేని మనిషిగా, ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాడని, తెలుగుదేశం పార్టీలో 30 సంవత్సరాలుగా పార్టీ కీ విధేయుడుగా, పార్టీ కష్టసుఖాల్లో నేనున్నానంటూ నడిపించిన సురేంద్ర కి ఈ కూటమి ప్రభుత్వంలో మంచి అత్యున్నత పదవి రావాలని అందరూ తెలుపుతూ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, జీవీఎంసీ ఇన్చార్జులు, వ్యాపారవేత్తలు,ఉద్యోగస్తులు,మిత్రులు,అనేక సంస్థల ప్రతినిధులు, జిల్లా నలుమూలల నుండి అధిక స్థాయిలో నాయకులు విచ్చేసి సురేంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రిల దోపిడీపై విచారణ చేయాలి




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తల్లీ కూతుళ్ళ మరణానికి కారణమైన ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి అని సీపీఐ, ఏఐటీయూసీ డిమాండ్ చేశారు.ఈ మేరకు స్థానిక కార్యాలయం లో విలేకరుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యంజిల్లాలో ప్రైవేటు ఆసుపత్రిల డాక్టర్లు వివిధ రోగాలు పేరుతో ప్రజలను భయాందోళనకు గురిచేసి లక్షలాది రూపాయలు దోచుకుంటున్న తీరుపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశాలు జారీచేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి సీపీఐ కోరంగి మన్మధరావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్ లు తెలిపారు. సోమవారంనాడు జియ్యమ్మమండలంలోని బట్లభద్ర గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లికూతుల్లు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పార్వతీపురంలో ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురం పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో తల్లికూతుళ్ళు వారంరోజులపాటు చికిత్స పొంది చివరలో రిఫరల్ చేయగా శ్రీకాకుళం విజయనగరం తరలించి మరణానికి కారణమైన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో చాలా ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ తెల్లకార్డు కలిగినవారినుండి ఆసుపత్రిలో జాయిన్ అయిన దగ్గర నుంచి ఫీజులు పేరిట, టెస్టుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేయడంపై విచారణ చేయాలన్నారు. పార్వతీపురం కేంద్రంలో ఆరోగ్యశ్రీ ఉండే ఆసుపత్రిలో ఏఏ రోగాలకు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నారో తెలియజేసే పట్టికలు కూడాలేవన్నారు. ఆరోగ్యశ్రీ ఉన్నట్లు కూడా రోగులకు తెలియజేసే పరిస్థితి లేదన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో చేరుతున్న రోగులనుండి లక్షలాది రూపాయలు తీసుకోవడమేగాక పలువురుని రిఫర్ చేయడం, పలువురు మృతి చెందిన ఆవివరాలు ప్రభుత్వానికి తెలియజేసే దాఖలాలు లేవని వారి తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రిలలో జరుగుతున్న మృతులపై కూడా విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, సీతంపేట, చిన మేరంగి ఏరియా హాస్పిటల్ తో పాటు మండల కేంద్రాల్లో ఉండే ఆసుపత్రిలో కూడా సరైన వైద్య సదుపాయాలు అందడం లేదని మందులు లేవని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరైన సేవలు అందకపోవడంతోనే ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో రకరకాల రోగాలు పేరు చెప్పి దోపిడీ చేస్తున్నారన్నారు. డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా టైఫాయిడ్ వ్యాధులతోపాటు ప్లేట్లెట్లు తగ్గిపోయాయని చెప్పి లక్షలాది రూపాయలు వసూలు చేయడం దీనిపై నియంత్రణ చేసే అధికారులు అధికారులు లేకపోవడం వలన ప్రజలు మానసికంగా ఎంతో ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. బట్లబద్రలోజరిగిన తల్లి కూతుర్ల మరణానికి కారణమైన ఆసుపత్రి వైద్యుల పైన, దీనికి కారణమైన ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలలో జరుగుతున్న దోపిడీపై సిపిఐ, ఏయుటియుసిలు పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులుసింహాద్రి దుర్గారావు, గరుగుబిల్లి సూరయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1976 నుండి 78 కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. కనకల సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన 76నుండి 78 వరకు 8,9,10 వ తరగతి విద్యార్థులసమావేశం లో పూర్వ విద్యార్థులు పాల్గొని తమ పాత జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెమరు వేసుకొన్నారు.పాఠశాలకు మైక్ సెట్అందజేసిన పూర్వవిద్యార్థులు పేదరికం తో ఇబ్బందులు పడుతున్న ముగ్గురు సహచర మిత్రులకు ఒక్కరికి 5వేల రూపాయిలను అందజేశారు. అనంతరం, చారిత్రిక కథలు, అందాల భీమిలి రచయిత, కళాసాహితి అధ్యక్షులు పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మను పూర్వ విద్యార్థులు ఘనం గా సత్కరించారు.సమావేశం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రమణ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్,న్యాయవాది ఎం చిన్నయ్య పాత్రుడు, కశింకోట ఎంపీడీఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం కోసం అందరూ పోరాడాలి





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పాత పెన్షన్ విధానానికి మోడీ గారు మంత్రివర్గం ఆమోదించిన ఏకీకృత పెన్షన్ పథకం ప్రత్యామ్నాయం కాదని, దీనిని అందరూ వ్యతిరేకించాలని, పాత పెన్షన్ విధానం కోసం పోరాటాన్ని కొనసాగించాలని సిఐటియు అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ కె ఎన్ ఉమేష్ పిలుపునిచ్చారు. డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు - ఓ పి ఎస్ సాధన కార్మిక వర్గ పాత్ర అనే సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏకీకృత పెన్షన్ విధానం పై దేశంలోనే మొదటిసారిగా సదస్సు జరుపుతున్న విశాఖపట్నం డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీని అభినందిస్తున్నామని, సదస్సులో భాగస్వామ్యమైనందుకు గర్వంగా ఉందని అన్నారు. రాష్ట్రాలలో త్వరలో జరగబోతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్కడ లబ్ధి పొందడం కోసమే ఏకీకృత పెన్షన్ విధానాన్ని ప్రకటించిందని చెప్పారు. ప్రపంచీకరణలో అంతర్భాగంగా ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు 2004లో నూతన పెన్షన్ విధానాన్ని కాంగ్రెస్, బిజెపి రెండు కలిపి తీసుకుని వచ్చాయని గుర్తు చేశారు. 97 లక్షల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ నిధులు 10.68 లక్షల కోట్ల రూపాయలు షేర్ మార్కెట్లో ఉన్నాయని. పెట్టుబడు దారులకు మరింత ప్రయోజనాలు చేకూర్చడం కోసం ప్రభుత్వ వాటాను 4.5 శాతం పెంచారని తెలియజేశారు. 20 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత నూతన పెన్షన్ విధానంలో పెన్షన్ గ్యారంటీ కల్పించారని, మనం కోరుకునేది కార్మికులు దగ్గర నుండి ప్రతినెల వసూలు చేసే పది శాతం కాంట్రిబ్యూషన్ లేకుండా పాత పెన్షన్ విధానం లాగనే అందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో ఏ వేతన సంఘం సిఫార్సులు అమలు కాలేదని, పోరాటం చేయ కుండా వేతన సంఘాలు ఏర్పడలేదని, చేసిన సిఫార్సుల అమలుకు పోరాటాలు చేయవలసి వచ్చిందని ఉదాహర ణగా గతంలో జరిగిన వాటిని గుర్తు చేశారు.8వ వేతన సంఘాన్ని తక్షణము ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేటీకరణకు, ప్రైవేటీకరణకు, కార్మిక కోడ్స్ పేరుతో కార్మిక చట్టాలు మార్పుకు వ్యతిరేకంగా కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని విశాల ఐక్యతతో నేడు దేశంలో కార్మిక ఉద్యమాలు జరుగుతున్నాయని తెలిపారు, వారందరి సహకారంతో పాత పెన్షన్ సాధన కోసం, 8వ వేతన సంఘం ఏర్పాటు కోసం పోరాటాలు కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

పెన్షన్ భిక్ష కాదని కార్మికుల హక్కుని సుప్రీంకోర్టు విశదీకరించిందని, మన 20 సంవత్సరాల సుదీర్ఘపోరాటాలు ఫలితంగా ప్రభుత్వంలో కదలిక వచ్చిందని ఏ ఐ డి ఇ ఎఫ్ మాజీ అదనపు కార్యదర్శి కామ్రేడ్ గుహతకుర్తా గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన కేంద్రీకృత పెన్షన్ విధానం సరైనది కాదని, పాత పెన్షన్ విధాన సాధన కోసం ఐక్య పోరాడాలని కొనసాగించాలని సదస్సులో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

పాత పెన్షన్ విధానాన్ని అనుభవిస్తున్న కార్మిక నేతలు అందరూ చర్చలకు వెళ్లి ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న శ్రీమాన్ మోడీ గారితో కలిసి కార్మికులకు పెన్షన్ లేకుండా గొంతు కోసారని, కొంతమంది హెచ్ఎంఎస్ కి సంబంధించిన రైల్వే నాయకులు రోడ్లమీద పండగలు చేసుకుంటే జాలేస్తుందని సదస్సుకు అధ్యక్షత వహించిన డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకట్రావు అన్నారు. 5 సంవత్సరాలు పదవుల్లో ఉండే పార్లమెంటు శాసనసభ్యులు పాత పెన్షన్ విధానంలో మోడీ గారితో సహితం అందరూ పెన్షన్ తీసుకుంటున్నారని చెప్పారు. ఏకీకృత పెన్షన్ విధానమే మంచిదైతే దేశంలోని పార్లమెంటు, శాసనసభ్యులు అందరూ తీసుకోవాలని, వారు అనుభవిస్తున్న పాత పెన్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అమలు జరపాలని కోరారు. మోడీ గారి మాయమాటలు నమ్మి ఏకీకృత పెన్షన్ విధానానికి వంత పాడొద్దని, పాత పెన్షన్ సాధన కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో విశాఖ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కే ఈశ్వర్ రావు గారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో గత ప్రభుత్వం చెప్పిన గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ కి కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ఏకీకృత పెన్షన్ స్కీమ్ కి పెద్దగా తేడా లేదని అందరూ వీటిని వ్యతిరేకించాలని కోరారు. పాత పెన్షన్ విధాన సాధన కోసం ఎప్పటిలాగానే ఐక్య పోరాటం పోరాటం కొనసాగిద్దామని అన్నారు. రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ బోలేనాథ్ గారు మాట్లాడుతూ ఏకీకృత పెన్షన్ మాకు ఆమోద యోగ్యం కాదని చెప్పారు. పాత పెన్షన్ విధానం కోసం 8వ వేతన సంఘం ఏర్పాటు కోసం ఐక్య ఉద్యమాలు కొనసాగిద్దామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ నరసింగ రావు గారు, కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి నాగేశ్వరరావు గారు టిఎన్టియుసి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె నాగార్జున గారు సదస్సులో మాట్లాడారు. నావెల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ కే శ్రీనివాసరావు గారు సదస్సుకు స్వాగతం పలకగా, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి అరుణ్ కుమార్ గారు వందన సమర్పణతో సదస్సు ముగిసింది. ఈ సదస్సులో వందల మంది పాల్గొన్నారు.

# కాలేయానికి కాస్త కాలం కేటాయించండి!



లివర్ శరీరంలో ఎంతో అవసరమైన అవయవం, ఎందుకంటే ఎప్పుడైతే ఆహారాన్ని తీసుకుంటే శరీరానికి పోషకాలు ఎలా అయితే అందుతాయో, అనవసరమైన లేక వ్యర్థ పదార్థాలు కూడా ఉంటాయి. అటువంటి వ్యర్థ పదార్థాలను బయటకు పంపించడానికి లివర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో ఉండేట టువంటి కెమికల్స్ స్థాయిలను రెగ్యులేట్ చేస్తుంది. అంతేకాకుండా బైల్ జ్యూస్‌ను తయారు చేస్తుంది. ఈ బైల్ జ్యూస్ వల్లనే శరీరంలో ఉండేట టువంటి వ్యర్థ పదార్థాలు తొలగిపోతాయి.

యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి అంటే ఆకుకూరలు, కూరగాయలు, చేదు లేక పులుపుకు సంబంధించిన కూరగాయలు మొదలైనవి తీసుకోవాలి. గ్రీన్ టీ, ఆపిల్ సిడర్ వెనిగర్‌ను ప్రతి రోజు తప్పకుండా తీసుకోవాలి. ఆహారంలో మార్పులు చేయడంతో పాటుగా క్రమం తప్పకుండా తేలిక పాటి వ్యాయామాలు చేయండి. బరువు పెరగకుండా చూసుకోండి. మరి లివర్ ఆరోగ్యం ఎందువల్ల దెబ్బ తింటుందో తెలుసుకోవాలి అంటే ఎటువంటి ఆలస్యం చేయకుండా దీనిని పూర్తిగా చదివేయండి.

**ఆల్కహాల్ తీసుకోవడం** : శరీరంలోని లివర్ వ్యర్థ పదార్థాలను తొలగించడానికి మాత్రమే కాకుండా ఫిల్టరేషన్, జీర్ణ ప్రక్రియ, మెటబాలిజం, డీటాక్సిఫికేషన్ మరియు విటమిన్లు మినరల్స్‌ను నిల్వ చేయడానికి సహాయపడుతుంది. ఈ విధంగా ఇటువంటి ప్రక్రియలు లివర్ సరైన విధంగా చేయాలి అంటే లివర్ ఆరోగ్యం ఎంతో మెరుగ్గా ఉండాలి. ఊబకాయం, అధిక బరువు వల్ల లివర్‌లో కొవ్వు పదార్థాలు ఎక్కువగా తయారవుతాయి. కాబట్టి ఎప్పుడూ కూడా సరైన డైట్‌ను పాటించండి.

ఆల్కహాల్ వల్ల ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే ముఖ్యంగా ఆల్కహాల్ ఎక్కువ మోతాదులో తీసుకుంటే లివర్ ఆరోగ్యం ఎంతో త్వరగా దెబ్బ తింటుంది. కేవలం ఆల్కహాల్ వల్ల లివర్‌కు వచ్చే సమస్యల్లో సహజంగా వచ్చేది ఏఆర్ఎల్డి. ఈ సమస్య రావడానికి గల కారణం ఎక్కువ మోతాదులో ఎన్నో సంవత్సరాల నుండి ఆల్కహాల్ తీసుకోవడమే. ఈ విధంగా లివర్ డ్యామేజ్ అయితే cirrhosis అనే తీవ్రమైన వ్యాధిని ఎదుర్కోవాల్సి ఉంటుంది అని గమనించాలి.

**లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడం** : జీవన విధానం సరిగ్గా లేక పోవడం వల్ల మరియు ఆల్కహాల్ అధిక మోతాదులో తీసుకోవడం వల్ల లివర్ సమస్యలు తరచుగా వస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఇది లివర్ ప్రక్రియను పాడు చేస్తుంది. వైరల్ ఎటాక్స్ వల్ల ఇన్ఫెక్షన్స్ రావడం కూడా లివర్ సమస్యలకు ఒక కారణం అని కూడా చెప్పవచ్చు. ఎప్పుడైతే చాలా సంవత్సరాల నుండి ఆల్కహాల్ అధిక మోతాదులో తీసుకుంటున్నారో దాని వల్ల ఇన్ఫ్లమేషన్ మరియు cirrhosis సమస్యతో భాద పడాల్సి వస్తుంది.

ఎప్పుడైతే లివర్‌కు ఇన్ఫెక్షన్, సమస్య వచ్చిందో లివర్ చేసేటటు వంటి ప్రథమ ప్రక్రియలు కూడా జరగవు. అంటే వ్యర్థ పదార్థాలను రక్తం నుండి తొలగించడం, రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిలను సరిగ్గా ఉంచడం, బైల్ జ్యూస్‌ను ఉత్పత్తి చేయడం, బ్లడ్ ప్లాస్‌కు కావాల్సిన ప్రొటీన్స్‌ను ఉత్పత్తి చేయడం వంటి మొదలైన ప్రక్రియలు సరైన విధంగా కొనసాగవు.

ఏఆర్ఎల్డి సమస్య లక్షణాలు :

శరీరంలో ఉండేటటువంటి అవయవాలలో గుండె, బ్రెయిన్, లివర్ వంటివి ఎంతో కీలకమైనవి. ఎప్పుడైనా వీటికి సంబంధించిన సమస్యలు వస్తే వెంటనే వాటిని పరిష్కరించుకోవాలి. తరచుగా చెక్ చేసుకోవాలి, డాక్టర్‌ను సంప్రదించాలి. అదే విధంగా ఈ సమస్య యొక్క లక్షణాలు వల్ల మన రోజు వారీ పనులను చేసుకోవడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. ఒక సారి ఇటువంటి సమస్యలు తలెత్తితే అవి ఎక్కువ అవుతాయి.

కాబట్టి జాగ్రత్త పడండి. కానీ ఈ లక్షణాలు తీవ్రంగా లేకపోతే వీటిని గుర్తించడం కష్టమే. ఏ ఆర్ ఎల్ డి సమస్య వల్ల లివర్ ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా మానసికంగా కూడా కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది అవే కన్ఫ్యూజన్, ఏకాగ్రత లేక పోవడం మూడ్ స్వింగ్స్ మరియు రోజు వారి పనులను చేసుకోవడానికి కూడా ఇబ్బంది కలగడం వంటివి తలెత్తుతాయి. కాబట్టి జీవన విధానాన్ని మార్చుకోండి. దానితో పాటుగా డాక్టర్‌ను సంప్రదించండి.

**లక్షణాలు** : లివర్ వ్యాధి కి సంబంధించిన ఇతర లక్షణాలు ఏమిటో కూడా చూద్దాం :

**అలసిపోవడం** : పని చేసినా లేక చేయక పోయినా కొంత సమయానికి నీరసంగా మరియు అలసటగా ఉండడం.

**బరువు తగ్గిపోవడం** : ఎలాంటి కారణం లేకుండా బరువు తగ్గడం. నిజానికి ఎందుకు బరువు తగ్గామో తెలియదు. లివర్‌కు సంబంధించిన వ్యాధి వచ్చినప్పుడు చాలా శాతం మంది బరువు తగ్గుతారు.

**పాదాలు పొంగిపోవడం** : కాళ్ల కింద భాగం లో, పాదాలలో వాపు కలగడం కూడా ఒక లక్షణమే.

**పొత్తి కడుపు లో వాపు** : పాదాలు పొంగిపోవడంతో పాటుగా పొత్తి కడుపు భాగంలో కూడా వాపు కలుగుతుంది.

**ఆకలి తగ్గి పోవడం** : ఎప్పుడైతే లివర్‌కు సంబంధించిన సమస్య వచ్చిందో అప్పుడు ఆకలి తగ్గి పోతుంది. ఎలాంటి ఆహారాన్ని తినాలి అని అనిపించదు.

**దాహం** : దాహం పెరుగుతుంది, ఎన్ని మంచి నీరు తాగిన సరే దాహం తీరినట్టు ఉండదు. గొంతు ఆరిపోయినట్టు అనిపిస్తుంది.

**వాంతులు** : వాంతులు అవడంతో పాటు వాంతులు అయ్యేటప్పుడు రక్తం కూడా వస్తుంది. కొంత మందిలో దీంతో పాటుగా మలవిసర్జన సమయంలో కూడా రక్తం వస్తుంది.

**కళ్ళు పసుపు రంగులోకి మారడం** : లివర్ కు సంబంధించిన వ్యాధుల వల్ల కళ్ళు రంగు పసుపు రంగులోకి మారుతుంది. అంతే కాకుండా చర్మం కూడా పాడిబారుతుంది. దాంతో పాటుగా చర్మ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

**నిద్రమత్తు** : రోజంతా ఎంతో నీరసంగా నిద్ర వస్తు న్నట్టు ఉంటుంది. ఉత్సాహంగా అసలు పని చేయ లేరు అలా ఉండడానికి కేవలం నిద్ర మత్తు కారణం.

**ఏ ఆర్ ఎల్ డి కు సంబంధించిన క్రిటికల్ కాంప్లికేషన్స్** : ఏ ఆర్ ఎల్ ఈ సమస్య వస్తే ఎన్నో రకాల తీవ్రమైన కాంప్లికేషన్స్ ఉంటాయి. అవి ఏమిటి అంటే పోర్టల్ హైపర్ టెన్షన్, వెరైసిస్, అసిటిస్ మరియు హెపాటిక్ ఎన్సెఫలోపతి.

**లివర్ పాడైతే వచ్చే ప్రమాదాలు** : లివర్ ప్రక్రియ దెబ్బ తినడం వల్ల లివర్ ఆరోగ్యం చెడిపోతుంది దానితో పాటుగా ఎన్నో రకాల సమస్యలు తలెత్తుతాయి. అవి ఏమిటి అంటే ఆటో ఇమ్యూన్ డిసీజ్, లివర్‌లో కొవ్వు చేరిపోవడం మరియు టైప్ 2 డయాబెటిస్ వంటి మొదలైన సమస్యలు తలెత్తుతాయి.

కాబట్టి తరచుగా చెకప్ చేయించుకుంటూ ఉండాలి. మీకు ఎలాంటి లక్షణాలు కనబడినా తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించి సరైన మెడికే షన్ ను తీసుకోండి. 45 ఏళ్లు పైబడిన తర్వాత మరింత జాగ్రత్తపడాలి. సంవత్సరానికి రెండు సార్లు కచ్చితంగా మెడికల్ చెకప్ చేయించుకుంటే మంచిది అని గమనించాలి. మీకు ఎలాంటి లక్షణమైనా కనిపిస్తే అది తీవ్రమైనది కాదు అని మీరు భావించవద్దు. చాలా మంది వారి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం వల్లనే వ్యాధి తీవ్ర తను పెంచుకుంటున్నారు అని గుర్తుంచుకోండి.

# ఉప్పు ఎక్కువగా తింటే త్వరగా చనిపోతారంట!



తగిన మోతాదులో ఉప్పు తీసుకునే వారితో పోల్చితే, ఆహారంలో అదనంగా ఉప్పు వేసుకుని తినేవారు అకాల మరణం చెందే ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. దాదాపు 5 లక్షల మంది ప్రజలకు సంబంధించిన వివరాలను అధ్యయనం చేసిన పరిశోధకులు దాని ఫలితాలను వెల్లడించారు.

ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు ఉంటేనే దానికి రుచి పెరుగుతుంది. వంటలో మసాలాలు, కారం ఎంత వేసినా ఉప్పు వేస్తేనేగాని టేస్ట్ రాదు. ఉప్పు మన ఆహారాన్నే కాదు ఆరోగాన్నీ ప్రభావితం చేస్తుంది. ఉప్పులో ఉండే సోడియం, పొటాషియం దీనికి కారణం. తగిన మోతాదులో ఉప్పు తీసుకునే వారితో పోల్చితే, ఆహారంలో అదనంగా ఉప్పు వేసుకుని తినేవారు అకాల మరణం చెందే ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. దాదాపు 5 లక్షల మంది ప్రజలకు సంబంధించిన వివరాలను అధ్యయనం చేసిన పరిశోధకులు దాని ఫలితాలను వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను యురోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురించారు.

యుఎస్ఎ లోని న్యూ ఓర్లీన్స్‌లోని టులేన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, ప్రొఫెసర్‌లు క్వి ఈ అధ్యయనం నిర్వహించారు. అకాల మరణాలు, వంటలో అధిక ఉప్పు మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించడానికి ఈ అధ్యయనం నిర్వహించినట్లు ప్రొఫెసర్ లు క్వి అన్నారు.

యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో జూలై 11న ఈ పరిశోధన గురించి ప్రచురించారు. ఈ అధ్యయనం 2006 నుంచి 2010 మధ్య నిర్వహించారు. యూకె బయోబ్యాంక్ ప్రాజెక్ట్‌లో 501,379 మంది పాల్గొన్నారు. అధ్యయనంలో పాల్గొనేవారిని ప్రశ్నపత్రాల ద్వారా వారు తమ భోజనంలో ఉప్పు వేస్తున్నారా లేదా అని అడిగారు. వారి ఆహారంలో ఎంత ఉప్పు వేసుకుంటున్నారు. ఎంత తరచుగా అదనపు ఉప్పు వేసుకుంటున్నారు అనే ప్రశ్నలు అడిగారు. తగిన మోతాదులో ఉప్పు తీసుకునే వారితో పోల్చితే ఆహారంలో పదే పదే అదనంగా ఉప్పు వేసుకుని తినేవారు అకాల మరణం చెందే ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనంలో కనుగొన్నారు.

ఆహారంలో అదనపు ఉప్పు తినడం వల్ల కలిగే నష్టాలు స్త్రీలు, పురుషులలో భిన్నంగా ఉంటాయని పరిశోధకులు వెల్లడించారు. 50 ఏళ్లు పైబడిన పురుషులు ఆహారంలో అదనపు ఉప్పు వేసుకుంటే దాదాపు 2.28 ఏళ్లలో ప్రాణాలు కోల్పోయారని అధ్యయనం కనుగొంది. 50 ఏళ్లు పైబడిన మహిళలు అదనపు ఉప్పు వేసుకుంటే దాదాపు 1.5 సంవత్సరాల్లో ప్రాణాలు కోల్పోతారు.

ఎంత ఉప్పు తినాలి?

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం, అధిక సోడియం వినియోగం ( రోజుకు 2 గ్రాముల కంటే ఎక్కువ, 5 గ్రా ఉప్పు/రోజుకు సమానం), తగినంత పొటాషియం తీసుకోకపోవడం (రోజుకు 3.5 గ్రా/ కంటే తక్కువ) వల్ల హైపర్‌టెన్షన్, గుండె సమస్యలు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. గ్లోబల్ హెల్త్ ఏజెన్సీ, రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పును తీసుకోవాలని సిఫార్సు చేస్తోంది.

ఉప్పు ఎక్కువ తింటున్నారని ఎలా తెలుస్తుంది?

గ్యాస్ సమస్యలు, వాపు, అధిక రక్తపోటు, దాహం ఎక్కువగా వేయడం, మూత్రవిసర్జన, నిద్రలేమి, నీరసం, జీర్ణకోశ సమస్యలు మొదలైన లక్షణాలు కనిపిస్తాయి.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి:** కూరలు వండే సమయంలో చాలామంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

సాస్‌లు, నిల్వ పచ్చళ్లు మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. ఇవి తీసుకోవడం తగ్గించాలి. పెరుగు, సలాడ్స్, పండ్లు వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది.

# నానబెట్టిన బాదంపప్పు తిని తొక్కలు పడేస్తున్నారా..?



బాదంపప్పులాగే వాటి తొక్కలు కూడా మన శరీరానికి కావాల్సిన అనేక పోషకాలను అందిస్తాయి. ఈ పీల్స్‌లో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి లక్షణాలు ఉంటాయి. ఇది చర్మం, జుట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొన్ని పరిశోధన ప్రకారం బాదం తొక్కలలో పుష్కలంగా పాలీఫెనాల్స్ కలిగి ఉంటాయి. ఇది మీ కంటి చూపును, జ్ఞాపకశక్తిని పెంచుతుందని చెబుతున్నారు నిపుణులు. షార్ట్ టర్మ్ మెమరీ లాస్‌కి కూడా ఇది మంచి పరిష్కారం అంటున్నారు.

బాదం తొక్కలలో ఉండే పాలీఫెనాల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. టైప్ 2 డయాబెటిస్‌లో ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో పాలీఫెనాల్స్ సహాయపడతాయి. ఇది గుండెల్లో వచ్చే దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు పాలీఫెనాల్స్ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడతాయి.

శరీరంలో రక్తం గడ్డకట్టడం అనేది తీవ్రమైన అనారోగ్య సమస్య. దీని వల్ల రక్తప్రసరణ ఆగిపోయి గుండెపోటు, పక్షవాతం వచ్చే అవకాశం ఉంది. కానీ పాలీఫెనాల్స్ రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇటీవలి అధ్యనాల ప్రకారం.. పాలీఫెనాల్స్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని సూచించాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి క్యాన్సర్ నుండి రక్షిస్తాయి.

బాదం తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫ్లేవనాయిడ్స్ కూడా ఉన్నాయి. ఇవి పేగులో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. బాదం తొక్కలు, గుమ్మడికాయ గింజలతో పొడిని తయారు చేసుకుని గోరువెచ్చని పాలలో కలిపి తీసుకుంటే.. మలబద్ధకం సమస్య నుంచి బయటపడవచ్చు.

బాదం తొక్కలతో హెయిర్ మాస్క్‌ని కూడా తయారు చేసుకోవచ్చు. దీని కోసం, 1/2 కప్పు బాదం తొక్క, 1 గుడ్డు, 1 టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె, 2 టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్, తేనె కలిసి ప్యాక్‌కి కావాల్సిన మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు అంతటికి బాగా పట్టించి సుమారు బాగా ఆరనివ్వాలి. ఆ తరువాత శుభ్రమైన నీటితో వాష్ చేసుకోవాలి. దీంతో మీకు ఇంట్లోనే హెయిర్ స్పా చేసుకున్నంత షైన్ వస్తుంది. దీంతో మీ జుట్టు ఆరోగ్యానికి కావాల్సిన విటమిన్ ఇ లక్షణాలను పుష్కలంగా కలిగి ఉంది.

# ఇంట్లోనే మౌత్‌వాష్ తయారు చేసుకోండిలా!

దంతాలు, చిగుళ్లు దృఢంగా ఉంచుకోవడానికి, నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉండాలంటే నోటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఈ రోజుల్లో నోటి దుర్వాసన నుంచి బయటపడటానికి చాలామంది మౌత్ వాష్‌ని వాడుతున్నారు. ఉదయాన్నే లేచి బ్రష్ చేసుకున్న తర్వాత మౌత్‌వాష్‌తో నోరు పుక్కిలించడం మనలో చాలామంది చేసేదే. దంతాలు-చిగుళ్ల ఆరోగ్యానికి, నోటి దుర్వాసనను దూరం చేయడానికి ఈ ప్రక్రియ తోడ్పడుతుంది. అయితే, మార్కెట్లో లభించే మౌత్‌వాష్‌లోని కెమికల్స్ మన నోట్లోని చెడు బ్యాక్టీరియాతో పాటుగా మంచి బ్యాక్టీరియాను కూడా చంపుతుందని కొన్ని పరిశోధనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు ఇది నోటి ఆరోగ్యకరమైన సూక్ష్మజీవిని నిర్వహించే సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో మౌత్ వాష్‌లు ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం:

**వంట సోడాతో:** అర గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అర టీస్పూన్ బేకింగ్ సోడా వేసి కలపండి. ఈ నీళ్లను మౌత్ వాష్‌గా వాడొచ్చు. ఈ నీళ్లతో రోజుకు 3 నుంచి 4 సార్లు మౌత్ వాష్ చేసుకోవచ్చు. నోటి దుర్వాసన తగ్గించడానికి, నోటిలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేయడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది. దీని ఆల్కలీన్ స్వభావం లాలాజల pH (5)ని పెంచుతుంది. సోడా, కెఫిన్ డ్రింక్స్ తాగినప్పుడు నోటి బ్యాక్టీరియా ద్వారా ఉత్పత్తి అయ్యే యాసిడ్స్‌ను ఎదురుకోవడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది.

**కొబ్బరి నూనెతో:** కొబ్బరి నూనె న్యూచురల్ మౌత్ వాష్‌లా సహాయపడుతుంది. మీరు నోరు శుభ్రం చేసుకోవడానికి 1 టేబుల్ స్పూన్ పచ్చి కొబ్బరి నూనె తీసుకుని 10 నిమిషాల పాటు పుక్కిలించండి. నూనెను ఉమ్మివేసి, సాధారణ నీళ్లతో మళ్లీ శుభ్రం చేసుకోండి. రోజూ బ్రష్ చేసేముందు ఇలా చేస్తే నోరు ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నూనె శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. ఇది నోటిలో ఏర్పడటాన్ని తగ్గిస్తుంది, అలాగే చిగుళ్ల వాపు రాకుండా రక్షిస్తుంది.



నోటిలో చెడు బ్యాక్టీరియాను తొలగిస్తుంది.

**ఉప్పుతో:** అర గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అర స్పూన్ ఉప్పు వేసి మిక్స్ చేయండి. ఈ నీళ్లను నోటిలో వేసుకుని పుక్కిలించండి. మీరు భోజనం తర్వాత ఇలా చేస్తే నోరు ఆరోగ్యంగా ఉంటుంది. సాల్ట్ వాటర్, మీ నోటిలో చెడు బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుం టుంది. ఇది దంత ఫలకం ఎక్కువగా రాకుండా అడ్డుకుంటుంది.

**కలబంద జ్యూస్:** అరకప్పు కలబంద జ్యూస్‌లో 1/2 కప్పు డిస్టిల్డ్ వాటర్, 1/2 బేకింగ్ సోడా వేసి కలపండి. మీరు బ్రష్ చేసిన తర్వాత ఈ నీటిని మౌత్ వాష్‌లా వాడండి. మీరు ఈ నీటితో రోజుకు 3 నుంచి 4 సార్లు మౌత్ వాష్ చేసుకోవచ్చు. కలబంద నోటిని శుభ్రం చేస్తుంది. చిగుళ్లు, పళ్లను దృఢంగా ఉంచుతుంది. కలబంద చిగుళ్ల రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. ఫలకం తక్కువ ఏర్పడేలా చూసుకుంటుంది.

**పెప్పర్‌మింట్ ఆయిల్‌తో** : ఒక కప్పు డిస్టిల్డ్ వాటర్‌లో 2,3 చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ వేయండి. మీరు ఈ వాటర్‌ను మౌత్ వాష్‌లా వాడొచ్చు. ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. నోటిలోని బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.

# తిప్పతీగతో డయాబెటిస్ అదుపు, ఎలాగంటే?

తిప్పతీగ. ఇది పొలాల్లో చెట్లను అల్లుకుని పిచ్చిమొక్కలా కనిపించే తీగజాతి మొక్క. ఆయుర్వేద ఔషధాల్లో వాడే తిప్పతీగతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేమిటో తెలుసుకుందాము.

శరీరంలో షుగర్ లెవెల్స్‌ను తగ్గించడంలో తిప్పతీగ దోహదపడుతుంది.

శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది, ఒత్తిడిని పారదోలగల శక్తి తిప్పతీగకు వుంది.

తిప్పతీగలో యాంటీ ఆర్థరైటిస్ గుణాలున్నాయి, కనుక నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

తిప్పతీగలో ఉండే ఆల్కలాయిడ్లు, లాక్టేన్లు వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

తిప్పతీగలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణం వల్ల జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి.

తిప్పతీగతో శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి పెరిగి డయాబెటిస్ అదుపులో వుంటుంది.



తిప్పతీగను గర్భిణీలు, పాలిచ్చే తల్లులు తీసుకోరాదని ఆయుర్వేదం చెపుతోంది.

# పుదీనా కషాయంలో ఉప్పు కలిపి పుక్కిలిస్తే?

వంటకాల్లో సువాసన కోసం పుదీనాను వాడుతుంటారు. ఐతే ఈ పుదీనాలో పలు ఔషధ గుణాలున్నాయి. అవేమిటో తెలుసు కుందాము. కడుపులో వికారంగా అనిపించి నప్పుడు పుదీనా వాసనను చూస్తే, వికారం మటుమాయం అవుతుంది. గర్భిణిలలో తలెత్తే పలు అనారోగ్య సమస్యలకు పుదీనా పచ్చడి ఔషధంగా పనిచేస్తుంది. తలనొప్పితో బాధపడే వారు పుదీనా ఆకులను ముద్దగా చేసి నుదుటి పై ఉంచితే ఉపశమనం లభిస్తుంది.

అపస్మారక స్థితిలోకి వెళ్లినవారికి రెండు చుక్కల పుదీనా రసం ముక్కులో వేస్తే కోలుకుంటారు. పిల్లలు కడుపునొప్పి, కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటే గోరువెచ్చని నీటిలో ఐదారు చుక్కల పుదీనా రసం కాచి తాగిస్తే ఉపశమనం కలుగుతుంది. చిన్న పిల్లలకు జలుబు చేస్తే పుదీనా నుండి తయారయ్యే మెంథాల్ ముద్ద, కర్పూరం, కొబ్బరి నూనెలతో మిశ్రమం చేసి ఛాతీకీ వీపునకు రాస్తే జలుబు తగ్గుతుంది.



నోటి దుర్వాసనతో ఇబ్బందిపడేవారు పుదీనా రసాన్ని నీటిలో కలిపి పుక్కిలించడం ద్వారా దుర్వాసనను పోగొట్టవచ్చు. గొంతు నొప్పితో బాధపడేవారు పుదీనా కషాయంలో ఉప్పు కలిపి పుక్కిలిస్తే సమస్య తొలగుతుంది.

## జన్మాష్టమి సందర్భంగా ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ఆన్‌లైన్ కవి సమ్మేళనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 26 ఆగస్టు 2024న జన్మాష్టమి శుభ సందర్భంగా, ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ఆన్‌లైన్ కవిత్వ సమావేశాన్ని నిర్వహించింది.

సోమవారం ఉదయం 7 గంటలకు ఆన్‌లైన్ కవి సమ్మేళనం ఏర్పాటు చేయబడింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె. వి.శర్మ ప్రత్యేక అతిథిగా గుజరాత్ నుండి హాజరైన డా. సునీల్ దత్ మిశ్రా, శ్రీమతి రాగిణి రాగం నుండి హాజరైన సరస్వతి వందన విశిష్ట అతిథులు, సంస్థ అధినేత డాక్టర్ శైలేష్ పుష్పాలను అందించారు. 6 గంటలకు జాతీయ గీతం ఫోరమ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న కిరణ్ చౌంకర్ దేవాని సంస్థకు చెందిన డాక్టర్ శైలేష్ వానియా శైల్ జీ సర్టిఫికెట్‌ను అందించారు.

## సెయింట్ జోసెఫ్ కళాశాల లో తిజార ఫెస్ట్ 27నుండి 31వరకు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఈ నెల 27/నుండి 31 వరకు తిజారా ఫెస్ట్-2K24(మేనేజ్‌మెంట్ వీక్)ని నిర్వహిస్తోందని పేర్కొంటూప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ ప్రోగ్రాం బ్రోచర్‌ను విడుదల చేశారు.విద్యార్థుల వాణిజ్య నిర్వహణకౌశలాలని మెరుగు పరిచేందుకు వారం రోజుల పాటు వివిధ రకాల అంతర కళాశాలల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కామర్స్ మేనేజ్ మెంట్ విభాగ అధ్యాపకులు పావని,సిబిల్, డా. రజని, డా. దివ్య, ప్రత్యూష,ప్రెస్ ఇన్ చార్జ్ డాక్టర్ పీకే జయలక్ష్మి,స్టూడెంట్స్ హాజరయ్యారు.

విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడం తో పాటు ప్రతిభను ప్రదర్శించడానికి వేదికను అందించడం దీని లక్ష్యమని నిర్వాహకులుతెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను 3రోజులు వరుసగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటగా గోపూజతో ప్రారంభమైన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించి శ్రీకృష్ణుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు కోలాటాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు, కోలాటం లో పాల్గొన్న విద్యార్థులకు శ్రీకృష్ణుని ఫోటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారు నిర్వహిస్తున్న అన్నదానాలు, సేవా కార్యక్రమాల, ఆధ్యాత్మికంగా నిర్వహిస్తున్న పూజలు, సంకీర్తనలు గురించి తెలుసుకొని, వివేకానంద సంస్థ వారిని అభినందిస్తూ, ఆయన సహాయ సహకారాలు సంస్థకు ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. ఈ మూడు రోజులు వరుసగా భారీ అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జనప్రియ అధినేత వేణు గోపాల్, మరియు జన సేన నాయకులు, టీడీపీ నాయకులు వివేకానంద సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేఆర్ఎం కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం సీతమ్మధార కేఆర్ఎం కాలనీలో గల రామావతార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలు స్కూల్ కరస్పాండెంట్ అయిన రామావతార్ మరియు ప్రిన్సిపాల్ వసంతి గారి చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగాయి ఇందులో భాగంగా పిల్లలు రాధాకృష్ణుల వస్త్రధారణలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# "క్వీన్ ఆఫ్ ది మాస్" గా పాపులర్ అయిన వంగలపూడి అనిత



ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి, తెలుగు మహిళా స్టేట్ ప్రెసిడెంట్ వంగలపూడి అనిత చాలా ధైర్యంగా మాట్లాడతారు. అసెంబ్లీలోనైనా, అసెంబ్లీ బయట అయినా సరే ఆమె ప్రత్యర్థులను మాటలతోనే చిత్తు చేస్తారు. ఎన్ని అవమానాలు ఎదురైనా వాటన్నిటినీ ఎదురొడ్డుతారు. అందుకే ఈమెను "ఫైటర్" అని పిలుస్తుంటారు. ఆమె ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో "క్వీన్ ఆఫ్ ది మాస్" గా పాపులర్ అయ్యారు. అనిత 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పాయకరావుపేట ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. వంగలపూడి అనిత 2009లో ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంఏ, ఎంఈడీ పూర్తి చేశారు. ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. ఆపై రాజకీయాల్లోకి వచ్చారు.

అనిత చాలా తెలివైన వారని చెప్పుకోవచ్చు. ఆమె సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ప్రతి విషయంపై స్పందిస్తారు. ప్రతిపక్ష నేతలు చేసే వ్యాఖ్యలకు దిమ్మతిరిగే కౌంటర్లు ఇవ్వడంలో ఆమె నేర్పరి. విజయసాయి రెడ్డి వంటి వైసీపీ సీనియర్ నేతల నోర్లు కూడా ఆమె సింపుల్‌గా మూయించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ఎక్స్ లేదా ట్విట్టర్‌లో 84 వేల దాకా ఫాలోవర్లు ఉన్నారు. అనిత తాను చేస్తున్న పనులకు సంబంధించిన ఫొటోలు, అలానే సమాచారాలను ఎప్పటికప్పుడు ట్విట్టర్ వేదికగా పంచుకుంటారు. ఆమె రోజూ వెళ్లే ప్రాంతాలు, ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలు, పనులను ట్విట్టర్ ద్వారా తెలుసుకోవచ్చు.

ఇటీవల ఆమె ఒక ప్రమాదంలో గాయాల పాలైన వారికి నష్టపరిహారం అందజేసి ఆ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తెలియజేశారు. వంగలపూడి అనితకు ఫేస్‌బుక్‌లో 1 లక్షా 25 వేల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో కూడా లక్షకు పైగానే ఫాలోవర్లు ఉన్నారు. ఒక ఏపీ హెూమ్మినిస్టర్ ఎలా చేస్తారు అనేది తెలియాలంటే ఈమె సోషల్ మీడియా అకౌంట్లో ఏదో ఒకటి ఫాలో కావచ్చు. ఈ ప్రభుత్వం ఎలా నడుస్తుందో అవగాహన పెంచుకోవడానికి అనిత అకౌంట్ స్టైల్ చెక్ చేస్తే సరిపోతుంది. అంత బాగా ఆమె ప్రతి దానిని షేర్ చేస్తున్నారు అలాగే రాష్ట్రంలో జరిగే ప్రతి విషయంపై స్పందిస్తున్నారు. అన్యాయాలను, అక్రమాలను నిలదీసి అడగడమే కాకుండా క్రైమ్ చేసిన వారికి తగిన శిక్ష పడేలాగా కూడా ఆమె చేస్తున్నారు.

# ప్రతి మహిళా సభ్యురాలు లక్షాధికారిగా ఎదగాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగపరచుకొని వారి జీవనోపాధి మెరుగుపరచుకొని "లక్ పతి దీదీ"(లక్షాధికారులు)గా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకాంక్షించారు.

మహారాష్ట్రలోని జల్గావ్ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన లక్ పతి దీదీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డి.ఆర్.డి.ఎ. పీడీ, ఇతర అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వర్చ్యువల్ గా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆర్థికంగా ఉత్తమ లక్ష్యాలను సాధించిన సభ్యులను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు ఇచ్చారు. బ్యాంకు లింకేజి ద్వారా 155 సంఘాల సహాయార్థం సమకూర్చిన రూ.14.26 కోట్ల విలువ గల మెగా చెక్కును సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని, తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ లక్షాధికారులుగా ఎదగాలని, మరింత మందికి చేయూత ఇస్తూ ప్రగతి సాధించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువులకు ఆన్లైన్ మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు, బ్రాండింగ్ కల్పించి ప్రచారం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఒక్కో మెట్టు ఎదుగుతూ లక్షలు సంపాదించే స్థాయికి ప్రతి మహిళా సభ్యురాలు ఎదగాలని, దానికి ప్రభుత్వం కల్పించే అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని హితవు పలికారు. సభ్యులకు అధికారులు అన్ని విధాలుగా సహకరించి అండగా నిలవాలని సూచించారు.

మహిళల వ్యాపార అభివృద్ధి సాధించి తద్వారా వారి జీవనోపాధి మెరుగు పరచుకొనుటకు విశాఖపట్నం జిల్లా నుంచి 740 మంది సభ్యులను గుర్తించాలని నిర్దేశించగా.. అనుకున్న దానికంటే మెరుగైన పని తీరు కనబరిచి.. జిల్లా నుంచి 1053 మంది Potential Lakhpati Didiలను గుర్తించామని డి.ఆర్.డి.ఎ. పీడీ శోభారాణి తెలిపారు. వారందరినీ లక్ పతి దిది (లక్షాధికారైన మహిళా సోదరి)గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పీడీ శోభారాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణపతి, ఎల్డీఎం శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ అధికారి పద్మలత, మైక్రో ఇరిగేషన్ పీడీ, పలువురు ఏపీఎంలు, ఏరియా కో ఆర్డినేటర్లు, సీఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో మంకీ పాక్స్ కు ప్రత్యేక వార్డు ఏర్పాటు

**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** దేశంలో ఇటీవల మంకీపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఒక వేళ ఏపీలో కేసులు వస్తే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరు పడకలు, అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు.

ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో సూపర్



స్పెషాలిటీ బ్లాక్ లో వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేష్ వెల్లడించారు.

# ఘనంగా బాలబాట వార్షికోత్స వేడుకలు

### పూలమాల నాటికల పుస్తకం ఆవిష్కరణ- బాదంగీర్ సాయికి అంకితం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బాలల మాసపత్రిక బాల బాట వార్షికోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. కొల్లూరు స్వరాజ్యం వెంకట రమణమ్మ సంపాదకత్వంలో వెలువడుతున్న బాల బాట 17 వ వార్షికోత్సవానికి ఆదివారం ఉదయం విశాఖ పౌర గ్రంథాలయం వేదిక అయ్యింది.

గరిమ సాహితీ సంస్థ, అధ్యక్షులు కె.నరసింహం స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత, నేషనల్ బుక్ ట్రస్ట్ దక్షిణ ప్రాంత అధికారి డాక్టర్ పత్తిపాక మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

బాలబాట సంపాదకరాలు కొల్లూరు స్వరాజ్యం వెంకట రమణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఆకాశవాణి కార్య నిర్వహణ అధికారి బి. రామ సూర్య ప్రకాష్ రావు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, పాఠ్య ప్రణాళిక విభాగం చైర్మన్ ఆచార్య అయ్యగారి సీతా రత్నం, రంగస్థల ప్రముఖులు రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకుడు బాదంగీర్ సాయి, సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరరావు, రచయిత్రి కల్లేపల్లి స్వర్ణలలిత వేదికను అలంకరించారు.

సత్య మాధవి మధురమైన ప్రార్థనా గీతం, సరస్వతీ చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలనతో సాహితీ సభ మొదలయ్యింది. రమణమ్మ తొలి పలుకులలో బాలబాట పదహారేళ్ల ప్రస్థానాన్ని వివరించారు. పత్రిక నిర్వహణలో సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రమణమ్మ రచించిన "పూలమాల" (పిల్లల నాటికలు). కల్లేపల్లి స్వర్ణలలిత రచించిన "స్నేహ దివ్వెలు", ఆచార్య సీతా రత్నం రచించిన" ఐసస్ యాత్ర " పుస్తకములను అతిథులు ఆవిష్కరించిరి. ముఖ్య అతిథి పత్తిపాక మోహన్ మాట్లాడుతూ బాల బాట పత్రికకు శుభాకాంక్షలు తెలియచేశారు. పుస్తకం వర్ధిల్లాలని అభ్యర్థించారు. "పూలమాల" పుస్తకాన్ని బాదంగీర్ సాయికి అంకితం ఇచ్చి రమణమ్మ సాయిని ఘనంగా సన్మానించారు. రచయిత్రి కల్లేపల్లి స్వర్ణలలిత ను కూడా సన్మానించారు. ఆచార్య అయ్యగారి సీతారత్నం పూలమాల పుస్తకాన్ని సమీక్షించారు. రమణమ్మ గారి బాలసాహిత్య కృషిని అభినందించారు. రమణమ్మ గారు పూలమాలలో నాటకీకరణ చేసిన "కష్టనష్టాలు,ప్రగతికి మెట్లు" మొదలగు కథలను వినిపించి, అందులో విశేషాన్ని తెలియచేశారు. స్వర్ణలలిత రచించిన "స్నేహదివ్వెలు" పుస్తకాన్ని ఎన్. నాగేశ్వరరావు సమీక్షిస్తూ తన గురువు రచించిన పుస్తకాన్ని శిష్యుడునైన నేను సమీక్ష జరపడం అదృష్టమని అభివర్ణించారు. స్వర్ణలలిత గారి రచనల జాబితాను చదివి, వాటిని జ్యోతిర్లింగాలతో పోల్చారు. వివిధ రకాల ఇతివృత్తాలను, అవి నేరుగా అర్థమయ్యే రీతిలో ఉండుటను ప్రశంసించారు. స్నేహదివ్వెలు లోని స్నేహ తత్వాన్ని వివరించారు. బాదంగీర్ సాయి మాట్లాడుతూ పూలమాల పుస్తకము తాను స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. పత్రికా రంగంలోని కష్టనష్టాలు వివరిస్తూ, తన స్వీయానుభవములు సభ ముందుంచారు. పిల్లలకు నాటక శిక్షణకు తమ ప్రయత్నాలను తెలియచేశారు. బాలబాటను భవిష్యత్తులో కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఆకాశవాణి కార్యనిర్వహణాధికారి బి. రామ సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ బాల బాట రమణమ్మ బాల సాహిత్య సేవను, పత్రికా నిర్వహణను శ్లాఘించారు. పిల్లలు చేత చదివించే బాధ్యతను సాహితీ వేత్తలు స్వీకరించాలని పిలుపునిచ్చారు. బాలబాట పిల్లలకే కాదు, పెద్దలకు కూడా ఎంతో అవసరమని చెప్పారు. కల్లేపల్లి స్వర్ణలలిత గారు తన స్పందన తెలియజేస్తూ, అందరికి కృతజ్ఞతలు అందజేశారు. రమణమ్మ తనకు స్ఫూర్తి అంటూ, ఆమె కృషిని పొగిడారు. ద్విభాష్యం రాజేశ్వరరావు తన ప్రసంగంలో రమణమ్మను ఆశీర్వదించారు. పి. వి. రామ్ కుమార్ వందన సమర్పణతో సభ ముగిసింది. మేడా మస్తాన్ రెడ్డి, వద్రే నాంచారయ్య, అడపా రామకృష్ణ, ద్విభాష్యం రాజేశ్వరరావు, శేఖరమంత్రి ప్రభాకర్, డా. కె. వి. మూర్తి, సి.హెచ్. చిన సూర్య నారాయణ, కె. నరసింహం, బాలగాయత్రి, సరికొండ రవీంద్ర, అకిరి సురేష్ తదితరులు హాజరయ్యారు.



## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం నేత్ర పర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## తాళం చెవులు, నెయిల్‌కట్టర్లు, కత్తిని మింగిన బాలుడు



బీహార్‌లోని మోతిహారిలో తల్లిదండ్రులు ఆన్‌లైన్ మొబైల్ గేమ్స్ ఆడుకోనివ్వడం లేదని ఓ బాలుడు తాళం చెవులు, నెయిల్ కట్టర్లు, కత్తిని మింగేశాడు. అయితే కొంతకాలం సదరు బాలుడు బాగానే ఉన్నాడని, ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు బాలుడి కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుడికి గంటకుపైగా శస్త్రచికిత్స చేసి అతడి కడుపులోని వస్తువులను వైద్యులు తొలగించారు.

## వైజాగ్ బీచ్ లో వెనక్కి వెళ్లిన సముద్రం

### తీరంలో బయటపడ్డ రాళ్లపై టూరిస్టుల సందడి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బీచ్ లో ఎగిసిపడే అలలను చూస్తే పెద్దవాళ్లు కూడా పిల్లల్లా మారిపోతారు. సరదాగా నీళ్లల్లో ఆడుతూ సేదతీరుతారు. అదే అలలు కాస్త వెనక్కి వెళితే.. రోజూ నీళ్లలో మునిగి ఉండే తీరం ఇంకాస్త బయటపడితే..? అరుదుగా జరిగే ఇలాంటి సంఘటనే సాయంత్రం వైజాగ్ లోని ఆర్కే బీచ్ లో చోటుచేసుకుంది. సముద్రం దాదాపుగా నాలుగు వందల మీటర్లు వెనక్కి వెళ్లింది. దీంతో తీరంలోని రాళ్లు బయటపడ్డాయి. బీచ్ లో సేద తీరేందుకు వచ్చిన జనం ఇది చూసి ఆశ్చర్యపోయారు. ఆపై రాళ్లపైకి చేరి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.

## ప్రజలు హక్కుల తో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గాంధీ సెంటర్ అధ్యక్షులు ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాటలాడుతూ ప్రజలు హక్కుల తో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయని తెలుసు కోవాలి.ప్రభుత్వాలు ఏ వి చేయాలి ఇవి చేయకూడదో చెప్పాల్సిన బాధ్యత మనంద రి మీ ద ఉన్న దని.అన్నారు చట్టాలను గౌరవ వించ వలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్న దని అన్నారు

సమావేశంలో డాక్టర్ సత్యమూర్తి...పి కన్నయ్య. వేదుల కామేశ్వర శర్మ...వర్రే నాంచారయ్య. మే డ మస్తాన రెడ్డి.. హుస్సేన్.. చాట్ల బాబురావు రెడ్డి. పరవస్తూ ఫణి శయన సూరి. సుజాత. బ్రాహ్మకు మారి రామేశ్వారి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికి ఎటువంటి అవసరం వచ్చిన వారికి సేవలు అందించేందుకు దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణఎప్పుడు ముందు ఉంటారు: కందులనాగరాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనసేన నగర పార్టీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు గారు నిర్వహించిన కార్యక్రమంలో నూతన వధూవరులు పెళ్లి కుమార్తె నీరజ , పెళ్ళికొడుకు లక్ష్మణ్ ను ఆయన ఆశీర్వదించి ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా వధువుకు బంగారు తాళిబొట్టు, పట్టు బట్టలు, మధు పరకాలు, పెళ్ళికి అయ్యే ఖర్చు అలాగే పెళ్లి రిజిస్ట్రేషన్ ఖర్చులు అందజేశారు.

అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు మంచి చేయాలని తపనతో నిస్వార్థ సేవలను అందచేస్తున్న డాక్టర్ కందుల నాగరాజును అభినందించారు.

అతని సేవలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.

డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఇటువంటి మంచి కార్యక్రమం జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సేవే లక్ష్యంగా తను చేస్తున్న మంచి కార్యక్రమాలు పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.

నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి అవసరం వచ్చిన వారికి సేవలు అందించేందుకు దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణగారు ఎప్పుడు ముందు ఉంటారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బయన సునీల్,జెర్రి పోతుల ప్రసాద్, వేణు గారు,కందుల రాజ శేఖర్, మద్ది రాజశేఖర్ రెడ్డి,మంత్రి శాలివాహన, ఆదిబాబు, లుక్స్ గణేష్,కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్ మరియు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షణ, వృక్షో రక్షిత రక్షితః స్మశాన వాకిట్లో ఫలసాయం మొక్కలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 84 వ వార్డు జీవీఎంసీ కొత్తూరు నర్సింగరావుపేట స్మశాన వాటిక ప్రహరీ గోడ లోపల సోమవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం ఆ గ్రామం కూటమి ప్రభుత్వం నాయకులు,గ్రామ ప్రజలు, ప్రారంభించమ ని 84 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీలాబాబు తెలిపారు. మొక్కలు నాటే కార్య క్రమానికి ముఖ్య అతిథిగా చింతామణి గణపతి దత్త క్షేత్రంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆంజనేయ రాజు, శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో ఫల సాయం వచ్చే మొక్కలను గ్రామానికి సహాయంగా అందించారు. స్థానిక కార్పొరేటర్ మాదం శెట్టి చిన్న తల్లి,నీల బాబు, స్మశానవాకిటికి చేరుకొని, స్థానిక ప్రజలతో కలిసి ఒక్కొక్కరితో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని నీలా బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయ రాజు, నీలా బాబు, ఇరువురు మాట్లాడుతూ ఈ మొక్కలు కొబ్బరి, మామిడి, నేరేడు, వేప, నిద్ర గన్నేరు, మొక్కలను వేయిస్తూ, రానున్న భవిష్యత్ తరాలలో అందరికీ ఉపయోగార్థం, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, వాటి నుంచి వచ్చే ఫల సాయం అందే విధంగా స్థానిక ప్రజలు ఏర్పాటు వీటి పెరుగుదలకు కృషి చేయాలని , ప్రతి గ్రామాలలో, పల్లెల్లో ఈ మొక్కలు నాటే కార్యక్రమం యువత చేపట్టాలని వృక్షో రక్షతి రక్షితః అని పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, చేబోలు దుర్గ ప్రసాద్,బల్లిన నాగు, వీరేశ్వరపు రాంప్రసాద్, కసిరెడ్డి అప్పలకొండ,సిరసపల్లి ప్రసాద్,మేడిశెట్టి ప్రకాష్, కరొట్ల కుమార్, గల్లా శివ, గొల్లవిల్లి సత్తి, గొల్లవిల్లి మణికంఠ, వీరశ్వరపు పెంటరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి రూ.20 వేల విలువైన గ్రంథాలు అందజేత



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ నియోజకవర్గం, అల్లిపురం లోని గ్రంథాలయానికి,సీనియర్ జర్నలిస్ట్ ఆడారి కొండలరావు రూ.20 వేల విలువైన ఆర్థిక,రాజకీయ, సామాజిక,సాహిత్య గ్రంథాలతో పాటు జర్నలిజానికి సంబంధించిన ఎన్నో విలువైన గ్రంథాలను అల్లిపురం వెంకటేశ్వర మెట్ట పై ఉన్న శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయంకు విరాళంగా అందజేశారు. గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ వితరణ జరిగింది.ఈ సందర్భంగా ఆడారి కొండలరావు మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన వీచికలు అన్నారు.గ్రంథాలయాల పఠనం వల్ల జ్ఞానం, విజ్ఞానం, పరిజ్ఞానం అద్భుతాయన్నారు.వీటిలో ఏది లేకపోయినా మనిషికి మిగిలేది అజ్ఞానమే అన్నారు.నిప్పులో చేయి పెడితే కాలుతుందని తెలుసుకోవటం జ్ఞానం. దీనితోపాటు నిప్పు ఎన్ని రకాలుగా పుడుతుందో తెలుసుకోవడం విజ్ఞానం.నిప్పును ఎలా ఉపయోగించుకోవచ్చు, ఎలా ఉపయోగించకూడదు అనే విషయాలు తెలిసి ఉండడం పరిజ్ఞానం అంటూ ఆయన ఉదహరించారు.లి లిపాలకులు ఎవరైనా గ్రంథాలయాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అయితే వీటిని కాపాడుకోవలసిన అవసరం సామాజిక వేత్తలపైన,ప్రజల పైన ఉందన్నారు. చినిగిన చొక్కా అయినా వేసుకో, కానీ ఒక పుస్తకాన్ని కొనుక్కో అని సామాజికవేత్త చలం అన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం పాలకవర్గం పెద్దలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో వాస్తవాలకు దూరంగా లోపభూయిష్టంగా గ్రామ సభలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కూటమి ప్రభుత్వంలో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు గొప్పగా నిర్వహించామని కూటమి నాయకులు ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు పార్వతీపురం నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు . సోమవారం నాడు ఆయన ప్రెస్ నోట్ విడుదల చేస్తూ పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామసభల పై ఆయన స్పందిస్తూ గతానికి భిన్నంగా కూటమి ప్రభుత్వంలో లోపభూయిష్టంగా సభలు నిర్వహణ జరిగాయి అని, వాస్తవానికి గ్రామ సభలు గ్రామ పంచాయతీ సర్పంచులు ఆధ్వర్యంలో నిర్వహించి స్థానిక ప్రజల అవసరార్థం అభివృద్ధి పనులు గుర్తించి వారి సమ్మతితో తీర్మానంలు చేయడం పరిపాటిగా వస్తున్న ఆనవాయితీ అని ఐతే ఇటీవల జరిగిన గ్రామ సభలు చాలా చోట్ల వాస్తవానికి భిన్నంగా అంతా కూటమి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో హడావిడిగా దౌర్జన్యంగా నిర్వహించి వారు చెప్పిన పనులకే తీర్మానం చేయించుకుని సర్పంచ్లను ప్రక్కన బెట్టి వారికి అనుగుణంగా సభలు మమా అనిపించేసారు అని ఆయన తెలిపారు.గతంలో టిడిపి ప్రభుత్వంలో కూడా ఇలానే ఎన్ఆర్జీఎస్ పథకం కింద కొన్ని పనులను చేపట్టి భారీ అవకతవకలకు పాల్పడడం జరిగిందని అందులో ప్రధానంగా గోశాలల నిర్మాణం, నీరు చెట్టు వంటి పనులు చేపట్టి అవినీతికి ఆస్కారం కల్పించారు అని అలానే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా అలాంటి అవినీతికే ఆస్కారం ఎక్కువ ఉంది అని ఐతే గతంలోలా లేకుండా ప్రజలకు నూటికి నూరు పాళ్ల అభివృద్ధి ఫలాలు అందేలా చూడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులు అన్నవి ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక సర్పంచ్, వార్డుల సభ్యులు సమక్షంలో జరిగేలా కాకుండా కూటమి నాయకులు అడ్డుతగలడం సరి అయిన విధానం కాదని ప్రెస్ నోట్ ద్వారా వాస్తవ పరిస్థితిని ప్రజలకు ఆయన తెలియచేయడం జరిగింది.

## ఫార్మాసిటీ ప్రమాదాలు యాజమాన్యం హత్యలే... సిఐటియు



పరవాడ, (విశాఖ సమాచారమ్): ఫార్మా సిటీలో జరుగుతున్న వరుస ప్రమాదాలన్నీ యాజమాన్యం యొక్క హత్యలే అని సిఐటియు విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్ విమర్శించారు. 22న రాత్రి పరవాడ ఎస్ఇజెడ్‌లోని సినర్జీన్ కంపెనీలో రియాక్టర్ పేలి 4గురు కార్మికులు 60%పైబడి తీవ్రగాయా లతో ఇండస్ హాస్పటల్‌లో చేరారు. వీరిలో ముగ్గురు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా విజయనగరానికి చెందిన సూర్యనారాయణ అనే కార్మి కుడు కూడా వున్నారు. వీరిలో ఇప్పటికీ జార్ఖండ్ చెందిన కార్మికుడు చనిపోగా సూర్యనారాయణ ఈ రోజు ఉదయం ప్రాణాలు కొల్పోయారు. సూర్యనారాయణకు భార్య సునీత, ఇద్దరు చిన్న పిల్లలు వున్నారు.

ఎసెన్షియా ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు చెల్లించిన విధంగానే వీరికి కూడా కోటి రూ॥లు నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబాలకు అన్ని విధాల ఆదుకోవాలని మరియు ప్రధానమంత్రి ప్రకటించిన 2లక్షల రూ॥లు, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రకటించిన 5లక్షల రూ?లు చెల్లించాలని కోరుతూ సిఐటియు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నిరసనకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, ఫార్మా సిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మా సిటీలో ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని అన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం,భద్రత చర్యలు చేపట్టకపోవడం వలనే ఈ ప్రమాదాలు తరుచూ సంభవిస్తున్నాయి. సెఫ్టీ ఆడిట్ నిర్వహించకపోవడం ఫ్యాక్టర్స్ ఇన్‌స్పెక్షన్స్ చేయకపోవడం ఫైర్, పొల్యూషన్ తనిఖీలు లేకపోవడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జివో నెం.64ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. బాధిత కుటుంబాలకు కోటి రూ?లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ప్రమాదం జరిగినప్పుడు హడవిడిగా ప్రకటనలు చేసి నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటుంది. కానీ తరువాత ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టడం లేదు. భద్రత చర్యలను అమలు చేయని యాజమాన్యాన్ని ఏ విధంగాను శిక్షించటం లేదు. దానితో భద్రతపై యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రమాదం జరిగిన కంపెనీల యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. పరవాడ అచ్చుతపురం, రాంబిల్లి ప్రాంతాల్లో విస్తారంగా ఫార్మా సిటీ కంపెనీలు వున్నా ఒక్క సూపర్ స్పెషాలిట లేకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో బర్నస్‌తో కూడిన సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మించాలన్నారు. ఆందోళనకు స్పందించి యాజమాన్యం, అధికారులు వెంటనే కోటి రూ॥ల చెక్కును వారి భార్య పేరు మీద ఇవ్వడం జరిగింది. మరియు దాహనసంస్కరణలకు 20వేల రూ॥లు సూర్యనారాయణ పార్థివదేహాన్ని విజయనగరం జిల్లా వారి స్వగ్రామానికి తరలించేందుకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు సిఐటియు జిల్లా నాయకులు ఎం.సుబ్బారావు, కె.చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ రాకుండానే తెరుచుకున్న తలుపులు.. నాలుగో అంతస్తు నుంచి కిందపడి వృద్ధుడి మృతి

ఫ్లోర్‌కు లిఫ్ట్ రాకున్నా తలుపులు తెరుచుకోవడంతో ఓ వృద్ధుడు నాలుగో అంతస్తు నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. హైదరాబాద్ శివారులోని గుడిమాల్కాపూర్‌లో జరిగిందీ ఘటన. రిటైర్డ్ ఫార్మసిస్ట్ అయిన 65 ఏళ్ల ఎంఎస్ సమియుల్లా బేగ్ స్థానిక ప్రియా కాలనీలో ఉంటున్నారు.

బేగ్ ఈ నెల 17న కేటరాక్ట్ సర్జరీ చేయించుకున్నారు. నిన్న కుటుంబ సభ్యులందరూ బయటకు వెళ్లగా ఇంట్లో భార్యాభర్తలిద్దరే ఉన్నారు. సాయంత్రం 5 గంటల సమయంలో బేగ్ తాముండే నాలుగో ఫ్లోర్ నుంచి కిందికి వెళ్లాలని అనుకున్నారు. లిఫ్ట్ వద్దకు వెళ్లి బటన్ నొక్కారు. అయితే, లిఫ్ట్ ఫ్లోర్‌కు చేరుకోనప్పటికీ తలుపులు తెరుచుకున్నాయి. ఈ విషయం తెలియని బేగ్ అందులో కాలుపెట్టే సరికి అమాంతం కిందపడిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన అపార్ట్‌మెంట్లలోని లిఫ్టుల పనితీరుపై ఆందోళనలు రేకెత్తిస్తోంది.

## మానవ జీవనం పై గీతా బోధనలు ప్రభావితం చేశాయి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మానవ జీవితంలో గీతా భోదనలు ఎంతో ప్రభావితం చేస్తాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం మేయర్ దంపతులు కృష్ణాష్టమి సందర్భంగా 11వ వార్డు ఆరిలోవ , దీన్ దయాల్ పురం, ముడసరి లోవ పార్కు, సాగర్ నగర్ ఇస్కాన్ టెంపుల్, గోపాలపట్నం భరత నగర్ తదితర ప్రాంతాలలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ శ్రీకృష్ణ కటాక్షం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గీతా బోధనలు మానవుని సన్మార్గంలో నడిపేందుకు ఎంతో ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు.

## శ్రీ కృష్ణ మందిరంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలో భాగంగా ఈనెల 16వ తేదీన ప్రారంభం అయినా వేడుకలు ఈనెల 27వ తేదీన ముగియనున్నవి. అందులో భాగంగా జన్మాష్టమి ఉదయం నాలుగు గంటలకు భగవంతునికి అభిషేకం తో ప్రారంభమైంది. భగవంతుని దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు లైన్ కట్టారు, దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, చైతన్య బ్రదర్స్ మరియు శిష్యబృందం లలిత సంగీతం ఆలపించి భక్తులను అలరిచారు ,

భక్తులనుద్దేశించి త్రిదండి స్వామి భక్తి సౌదా కేషేవ గోస్వామి మహారాజ్ ప్రసంగించి ఎల్లపుడు భగవంతుని సేవలో ఎవరు ఉంటారో వారికీ జన్మ జన్మ లకు భగవంతుడు తోడు ఉంటాడని తెలిపారు. సాయంత్రం 10గంటలకు బాలాగోపాలునికి పంచామృతాలు, దేశ నలు మూలల నుంచి సేకరిచి జీవనదీ జలాలు, వివిధ రకాల పుష్పలతో అభిషేకం లో భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని ప్రద్యున్మాదాస్ తెలిపారు.

## మొదటిసారి నా అక్షరం

మొదటిసారి నా భావాన్ని అక్షరీకరించే
సందర్భమది నాకింకా గుర్తుంది
దుఃఖిస్తున్న నా గుండె
అపరిచిత చిత్యము పై కూర్చుని
పొట్లం మడతల్లోంచి భావం చే జారిపోకుండా
అక్షరాల్ని పొందిగ్గా కూర్చే అపూర్వ దృశ్యమది..!!

సాతానయ్యవారి చతురాక్షరీ చాత్తాద
రా మా ను జ మంత్రోపాసనములు
శ్రవణములకు తాకే వేళ మైలు రాళ్ళ కొలతల్లో
నన్ను.. నేనే మైమరిచిన వేళ
శిరస్సు తెగిపడిన వైనమూ తెలియనరాని వేళ
నేత్రాలలోరుధిరము కారుతున్నా చలించని వేళ
చేతివేళ్ళ కదలికల మధ్య మొదటిసారి సలిస్తున్న
నా కలం అక్షరాలను... నే చూస్తున్న..!!

స్మశానాంతమున అస్తమిస్తున్న జీవ రసమే
విశ్వమంతా కనిపించే అలౌకిక సౌందర్యమని
ఆ క్షణం నాకనిపించింది..!
నాటితో నా ప్రస్తానం ఆరంభమైంది
ప్రభాత, అస్తమయ సూర్య కాంతులలో నే రాసే
పుస్తకపు పేజీలు నిండిపోతున్నా.. నా,
కనుబొమ్మల మధ్య ఒక చీకటి తెర
మాత్రం ఎప్పటికీ మిగిలే ఉంటుంది..!!

నా ఈ ప్రస్థానంలో
కవిత్వమనే అగ్ని దగ్గరకు వచ్చి మాడిపోయి
రాలిపోయే దీపపు పురుగుల్ని ఎందర్నో
చూసాను
గాల్లోంచి ఎగిరొచ్చే పొగడ్త కోసం
చాతక పక్షుల్లా నిరీక్షించి నిష్క్రమించే
వారినీ చూసాను
లేత రాతలను చూసి పల్లికిలించిన
వరాహ సౌందర్యుల విలాస విషాద
ఘట్టాలనూ చూసాను
ముఖపుస్తకంలో మదమెక్కిన మద బలంతో
చచ్చు రాతలు రాసి డప్పులేసుకునే
నపుంసకుల తవికలూ చూసాను
తలపండిన పండిత పుంభావ సరస్వతుల
కర్ణ ఖజిత రత్న మహారూప లక్షణ
విలక్షణ విస్వరూప రహస్యాక్షరాలనూ చూసాను
కానీ కలియుగ దౌర్భాగ్యం
ఇక్కడ ప్రాణం పోసుకున్న వాక్యం మరెక్కడో
కవితై తేలుతుంది
దానికన్నా అచేతనంగా ప్రాణం వదిలెయ్యడమే
శ్రేయస్కరమనిపిస్తుంది..!!

# जम्मू-कश्मीर विधानसभा चुनाव में बीजेपी ने ४४ उम्मीदवारों की घोषणा की



**नई दिल्ली (विशाखा समाचार) :** जम्मू-कश्मीर में होने वाले विधानसभा चुनाव के लिए बीजेपी ने 44 उम्मीदवारों की पहली सूची जारी कर दी है। सोमवार को जारी अपने उम्मीदवारों की पहली सूची में बीजेपी ने पहले चरण की 15 सीटों, दूसरे चरण की 10 सीटों और तीसरे चरण की 19 सीटों के लिए अपने उम्मीदवारों की घोषणा की है।

बीजेपी ने पंपोर से इंजी सैय्यद शौकत गयूर अंद्राबी, राजपोरा से अर्शीद भट्ट, शौपियां से जावेद अहमद कादरी, अनंतनाग पश्चिम से मोहम्मद रफीक वानी, अनंतनाग से एडवोकेट सैयद वजाहत, किश्तवाड़ से शगुन परिहार, भद्रवाह से दिलीप सिंह परिहार, गजय सिंह को मैदान में उतारा है। डोडा से राणा, रामबन से राकेश ठाकुर, बनिहाल से सलीम भट्ट, हब्बाकदल से अशोक भट्ट और रियासी से कुलदीप राज दुबे को उम्मीदवार घोषित किया गया है।

पार्टी के अन्य उम्मीदवारों की बात करें तो बीज.`पी ने श्री माता वैष्णो देवी विधानसभा सीट से रो. हित दुबे, बुद्धल से चौधरी जुल्फिकार अली, मेंढर से मुर्तजा खान, नगरोटा से देविंदर सिंह राणा, जम्मू पश्चिम से अरविंद गुप्ता, जम्मू से शाम लाल शर्मा को मैदान में उतारा है। उत्तर, अखनूर से मोहन लाल भगत और छंब से राजीव शर्मा को मैदान में उतारा गया है। बीजेपी के राष्ट्रीय अध्यक्ष जेपी नड्डा की अध्यक्षता और प्रधानमंत्री नरेंद्र मोदी की मौजूदगी में रविवार को हुई बीज.`पी की केंद्रीय चुनाव समिति की बैठक में इन उम्मीदवारों के नामों पर मुहर लगी।

इस सूची की खास बात यह है कि इसमें पूर्व डिप्टी सीएम और जम्मू-कश्मीर विधानसभा के पूर्व स्पीकर डॉ. भी शामिल हैं। निर्मल सिंह को टिकट नहीं मिला है। निर्मल सिंह ने 2014 में बिलावर विधानसभा सीट से जीत हासिल की थी। वहीं, पूर्व डिप्टी सीएम कवींद्र गुप्ता को भी टिकट नहीं मिला है। हालांकि, कयास लगाए जा रहे हैं कि अगली सूची में कवींद्र गुप्ता के नाम की घोषणा हो सकती है, लेकिन इस सूची में प्रदेश बीजेपी अध्यक्ष रवींद्र रैना के नाम की घोषणा नहीं की गई है।

आपको बता दें कि जम्मू-कश्मीर में तीन चरणों में विधानसभा चुनाव होने हैं। राज्य में पहले चरण के मतदान के तहत 18 सितंबर को 24 सीटों पर चुनाव होना है। दूसरे चरण के तहत 26 सीटों पर 25 सितंबर को और तीसरे चरण के तहत 40 विधानसभा सीटों पर एक अक्टूबर को मतदान होगा।

# जिला कलक्टर ने वित्तीय सम्मेलन व्यवस्थाओं का किया निरीक्षण



**विशाखापट्टनम (विशाखा समाचार) :** जिला कलेक्टर एम.एन. हरेंधीरा प्रसाद ने कहा कि इस महीने की 29 तारीख को होने वाला आर्थिक व्यवस्था-क्रियान्वयन नीति सम्मेलन अधिकारियों के समन्वय से सफल होना चाहिए। सोमवार सुबह कलेक्टर ने संयुक्त कलेक्टर के.मयूर अशोक, जीवीएमसी आयुक्त पी. संपत कुमार और आरडीओ डी. हुसैन साहब के साथ नोवाटेल में गुरुवार को होने वाले सम्मेलन की तैयारियों की समीक्षा की। होटल के हालात देखने के बाद उन्होंने अधिकारियों को कई निर्देश दिये. अधिकारियों को निर्देश दिए गए कि व्यवस्थाओं में कोई कमी नहीं रहनी चाहिए, क्योंकि सम्मेलन में कई राज्यों से गणमान्य व्यक्ति, प्रतिनिधि और उच्च अधिकारी आ रहे हैं। उन्होंने यह भी कहा कि उन्हें आवंटित आवास, भोजन और परिवहन सुविधाएं पर्याप्त होनी चाहिए। उन्होंने कहा कि सम्मेलन के एक दिन पहले से लेकर सम्मेलन समाप्ति तक कहीं भी कोई समस्या उत्पन्न नहीं होनी चाहिए।

कलक्टर ने कामना की कि जीवीएमसी, राजस्व, पुलिस, ईपीडीसीएल, चिकित्सा एवं अन्य विभागों के अधिकारी समन्वय स्थापित कर कार्यक्रम को सफल बनायें।

कार्यक्रम में संयुक्त कलेक्टर के. मयूर अशोक, जीवीएमसी आयुक्त पी. घ्संपत कुमार, आरडीओ डी. हुसैन साहब और अन्य अधिकारी भी शामिल हुए।

## आदिपुरुषश एक्ट्रेस आशा शर्मा ने बंद की आंखें



**अमरावती (विशाखा समाचार) :** फिल्म उद्योग में त्रासदी हुई। लोकप्रिय अभिनेत्री आशा शर्मा का निधन हो गया। वह 88 साल की हैं। उनकी मौत का कारण सामने नहीं आया है। सिने एंड टीवी आर्टिस्ट एसोसिएशन ने सोशल मीडिया प्लेटफॉर्म पर उनके निधन की पुष्टि की। कहा जा रहा है कि इंडस्ट्री ने एक और एक्ट्रेस खो दी है। उनके परिवार के प्रति संवेदना। आशा शर्मा टेलीविजन पर अपना नाम कमा रही हैं। श्कुमकुम भाग्यश सीरियल ने उन्हें अच्छा नाम दिलाया। उन्होंने न सिर्फ सीरियल्स में बल्कि कई फिल्मों में भी काम किया। उन्होंने ज्यादातर श्दो दिशाएंश, श्मुझे कुछ कहना हैश, श्प्यार तो होना ही थाश, श्हम तुम्हारे हैं सनमश जैसी फिल्मों में अभिनय किया। 1982 में आशा ने हेमा मालिनी और धर्मेंद्र अभिनीत फिल्म श्दो दिशाएंश में श्रीमती रेवीन शर्मा की भूमिका निभाई। इस फिल्म में उनके अभिनय की सराहना की गई। आशा शर्मा को आखिरी बार प्रभास और कृति सेनन स्टारर आदिपुरुष में देखा गया था। इस फिल्म में आशा शर्मा ने सबरी का किरदार निभाया था। भले ही वह इस फिल्म में कम समय के लिए नजर आईं लेकिन उन्होंने अपनी एक्टिंग से प्रभावित किया।

## आंध्र प्रदेश में राजस्व सम्मेलन 1 सितंबर 2024 से



**अमरावती (विशाखा समाचार) :** आंध्र प्रदेश मंत्री मंडीपल्ली रामप्रसाद रेड्डी ने खुला. सा या है कि 1 सितंबर 2024 के राज्य भर में राजस्व बैठकर आयोजित की जाएगी। उन्होंने कहा कि राजस्व विभाग में अभिलेखों में ऑनलाइन थर्ड साइड हेरा फेरी की शिकायत ग्राम स्तर पर अधिकारी पीडीती से लेंगे। उन्होंने कहा कि पिछले 5 वर्ष में लोगों को राजस्व के मामले में कई समस्याओं का सामना करना पड़ा है। उन्होंने कहा कि इन बैठकों को ग्राम कर के अधिकारियों से लेकर कलेक्टर तक भाग लेंगे। मंत्री ने तेलुगू देशम पार्टी केंद्रीय कार्यालय में जनता दरबार लगाया और वहां आए लोगों से अनुरोध प्राप्त किया उन्होंने कहा कि हर समस्या को स्थानीय अधिकारियों के संज्ञान में लाकर समाधान कराए जाएंगे।

# धूमधाम से मनाया गया श्रीकृष्ण जन्माष्टमी



**विशाखापट्टनम (विशाखा समाच.ार) :** स्वामी विवेकानन्द धर्मार्थ सेवा संगठन द्वारा लगातार तीन दिनों तक श्रीकृष्ण जन्माष्टमी समारोह का आयोजन किया जा रहा है। सबसे पहले, समारोह की शुरुआत गोपूजा से हुई, जिसमें मुख्य अतिथि के रूप में दक्षिण निर्वाचन क्षेत्र के सांसद श्री वंशी कृष्ण श्रीनिवास शामिल हुए। जिन्होंने भगवान कृष्ण की पूजा की और भगवान कृष्ण का आशीर्वाद लिया। बाद में, विवेकानन्द संस्था ट्यूशन के छात्रों ने हर्षोल्लास के साथ कोलाटम का आयोजन किया और कोलाटम में भाग लेने वाले छात्रों को भगवान कृष्ण की तस्वीरें दीं। इस अवसर पर एम.एल.ए. वंशी कृष्णा ने कहा कि विवेकानन्द संस्था ने संस्था द्वारा आयोजित भोजन दान, सेवा कार्यक्रम, आध्यात्मिक पूजा और संकीर्तन के बारे में जानने के लिए विवेकानन्द संस्था को बधाई दी। संगठन के अध्यक्ष अप्पाराव ने बताया कि वे लगातार तीन दिनों तक विशाल भोजन दान कार्यक्रम आयोजित कर रहे हैं, इस कार्यक्रम में जनप्रिय नेता वेणु गोपाल, जन सेना नेता, टी.डी.पी. नेता, विवेकानन्द संगठन के सदस्य और ट्यूशन छात्र शामिल हुए।

## सरकारी अस्पताल में मंकी पह्क्स के लिए विशेष वार्ड की स्थापना



**विजयवाड़ा (विशाखा समाचार) :** हाल ही में देश में मंकीपॉक्स के मामले बढ़ते जा रहे हैं। इसके साथ ही एपी सरकार ने एक अहम फैसला लिया है। आंध्र प्रदेश में मामले सामने आने पर युद्ध जैसी कार्रवाई करने के लिए विजयवाड़ा के नए सरकारी अस्पताल में छह बिस्तरों और अत्याधुनिक चिकित्सा उपकरणों वाला एक विशेष वार्ड स्थापित किया गया है। अस्पताल के अधीक्षक डॉ. वेंकटेश ने बताया कि स्वास्थ्य विभाग के उच्च अधिकारियों के आदेश पर सुपर स्पेशलिटी ब्लॉक में एक वार्ड बनाया गया है।

# गृह मंत्री अनिता सोशल मीडिया पर तहलका मचा रही हैं



**विशाखापट्टनम (विशाखा समाचार) :** गृह मंत्री वंगालापुडी अनिता जिन्हें आंध्र प्रदेश में एक सच्चे योद्धा के रूप में जाना जाता है, सोशल मीडिया पर क्वीन ऑफ द मास के नाम से लोकप्रिय है। सभी लोकप्रिय सोशल मीडिया साइटों पर लाखों अनुयायी है। आंध्र प्रदेश की गृह मंत्री और तेलुगू महिला प्रदेश अध्यक्ष वंगालापुडी अनिता बेहद बेबाकी से अपनी बात रखती हैं। विधानसभा में हो या विधानसभा के बाहर, उनके विरोधियों को शब्दों से ही नेस्तनाबूद कर दिया जाता है। चाहे तुम्हें कितने भी अपमान सहने पड़ें, तुम सबका सामना करोगे। इसीलिए उन्हें ष्फाइटरष् कहा जाता है। वह आंध्र प्रदेश की राजनीति में ष्जनता की रानीष् के रूप में लोकप्रिय हुईं। अनीता ने 2024 का विधानसभा चुनाव पायकाराओपेट एससी आरक्षित निर्वाचन क्षेत्र से जीता। वंगालापुडी अनीता ने 2009 में आंध्र विश्वविद्यालय से एमए, एम.एड पूरा किया। अध्यापक के रूप में कार्य किया। फिर वे राजनीति में आये। अनीता को बहुत बुद्धिमान कहा जा सकता है। वह सोशल मीडिया पर भी काफी एक्टिव रहती हैं. हर बात का जवाब देता है. वह विपक्षी नेताओं की टिप्पणियों का तीखा जवाब देने में माहिर हैं। उन्होंने विजयसाई रेड्डी जैसे वाईसीपी के वरिष्ठ नेताओं का मुंह भी बंद कर दिया। सोशल मीडिया प्लेटफॉर्म एक्स या ट्विटर पर उनके 84 हजार तक फॉलोअर्स हैं। अनीता नियमित रूप से अपने काम से जुड़ी तस्वीरें और जानकारी ट्विटर पर शेयर करती रहती हैं। वह रोजाना कहां-कहां जाती हैं, लोगों के लिए क्या कार्यक्रम और काम कर रही हैं, यह आप ट्विटर के जरिए जान सकते हैं। हाल ही में उन्होंने एक हादसे में घायल हुए लोगों को मुआवजा दिया और इसकी जानकारी ट्विटर प्लेटफॉर्म पर दी। वंगालापुडी अनिता के फेसबुक पर 1 लाख 25 हजार से ज्यादा फॉलोअर्स हैं। इंस्टाग्राम पर भी उनके एक लाख से ज्यादा फॉलोअर्स हैं। यदि आप जानना चाहते हैं कि एपी गृह मंत्री कैसे काम करते हैं, तो आप उनके एक सोशल मीडिया अकाउंट को फॉलो कर सकते हैं। यह सरकार कैसे चलती है यह समझने के लिए अनिता के अकाउंट का अंदाज ही काफी है। बहुत अच्छे से वह सब कुछ साझा कर रही है और राज्य में होने वाली हर चीज पर प्रतिक्रिया दे रही है। वह न केवल अन्याय और अनियमित.ताओं की मांग कर रही है बल्कि यह भी सुनिश्चित कर रही है कि अपराध करने वालों को सजा मिले।

## आ गए विश्व कप के गणेश जी



**विशाखापट्टनम (विशाखा समाचार):** मुंबई रू मालूम हो कि भारतीय टीम ने इस साल टी20 वर्ल्ड कप जीता था। मुंबई में कुछ भक्तों ने टी20 वर्ल्ड कप थीम पर गणेश जी बनाए हैं। मुशिका ट्रॉफी उठाती है और झंडे के साथ गणेश की मूर्ति लहरा रही है। खबर है कि इस मूर्ति की प्राण प्रतिष्ठा मुंबई शहर में गणेश चतुर्थी पर की जाएगी। इसी बीच हमारे देश में गणेश जी बनाकर साल में होने वाली अद्भुत घटनाओं पर स्तुति प्रकट करने का सिलसिला अनादिकाल से चला आ रहा है।

## सूचना

**14 सितंबर 2024 हिंदी दिवस के पावन अवसर पर विशाखा समाच.ार हिंदी पत्रिका की ओर से हिंदी दिवस पर कविताओं का आमंत्रण किया जाता है।**

**सभी लेखक, कवि और साहित्यकारों से अनुरोध है कि वे हिंदी दिवस पर अपनी कविताओं को नीचे दिए व्हाट्सएप नंबर पर कविता के साथ फोटो, शैक्षिक योग्यता और पूरा पता मोबाइल नंबर के साथ भेजने की कृपा करें। भेजने की अंतिम तिथि 8 सितंबर 2024 शाम 5रू00 बजे तक।**

**टी शिरीष,**
**संपादक,**
**व्हाट्सएप नंबर 9948749799.**

### कृष्णाष्टमी समारोह में भाग लेते शहर के मेयर दम्पति



**हैदराबाद (विशाखा समाचार) :** शहर के मेयर गोलागानी हरि वेंकट कुमारी ने कहा कि हम सभी को भगवान कृष्ण की भावना को समझना चाहिए जो हमें प्रेरित करती है। सोमवार को श्रीकृष्णाष्टमी के अवसर पर मेयर दंपति ने श्रीहरिपुरम पवन पुत्र सिटी और मलक.ापुरम वेंकन्नापलेम, गोला विधि और अन्य स्थानों पर श्रीकृष्ण मंदिर में कृष्णाष्टमी समारोह में भाग लिया।

इस अवसर पर नगर महापौर द्वय ने कहा कि हम सभी को कृष्ण के दर्शन को समझना चाहिए, कन्नय लीलाएँ अद्भुत हैं, गोकुल कृष्ण उत्सव में भाग लेना बहुत प्रेरणादायक है और वे चाहते हैं कि शहर के सभी लोग भगवान के इस अवसर पर प्रसन्न और आनंदित रहें।

विशाखासमाचार हिंदी पृष्ठ में अपनी विज्ञापन, न्यायालय नोटिस, नाम सुधार, निविधा अनुसूचना, अनूदित कार्य, अन्य के लिए संपर्क करें - के.वी.शर्मा- 7075408286, राघवेंद्र मिश्रा - 8464006295.

# పచ్చదనంతో పర్యావరణం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజక వర్గం పరిధి 19వ వార్డు వాసవానిపాలెం లో గల ప్రభుత్వ మత్స్యకార పాఠశాలలో ద్వారకా నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాన్ టు దస్క్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథైన లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రొఫెసర్ ఎన్.వీ బీ.ఎస్ ఎస్. ప్రసాద్ స్కూల్ కి విచ్చేసి స్కూల్ యొక్క ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. తద్వారా కాలుష్య రహిత సమాజాన్ని స్థాపించాలని తద్వారా సమాజానికి కలుషితము లేని సమాజాన్ని ఇవ్వాలని బోధించారు. అలాగే మరో అతిథి మొదటి వైస్ గవర్నర్ డి. సూర్య ప్రకాష్, మరియు రెండో వైస్ గవర్నర్ కే.వీ. సుబ్బరాజు, నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటి స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ కి తోడ్పడాలని చెప్పారు. ద్వారక నగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పీ .జీ.లక్ష్మీనారాయణ, కార్యదర్శి పి.జీ. ప్రసాద్, కోశాధికారి, బీ. హనుమంతు రావు, రీజనల్ చైర్ పర్సన్, కే.ఎస్. కుమార్, డిస్టిక్ చైర్పర్సన్ పేర్ల భాస్కర రావు , ఏ యూ మాజీ వైస్ ఛాన్సర్ టి. గోపాలకృష్ణ , వివిధ లైన్స్ సభ్యులు ద్వారకా నగర్ లైన్స్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ట్రైనీ వైద్యురాలి హత్యాచార కేసులో కీలకపరిణామాలు..

## పాలీగ్రాఫ్ టెస్టులో నిందితుడు ఏం చెప్పాడంటే

కోల్‌కతా, ఆగస్టు 26: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. అయితే విచారణలో భాగంగా అతడికి ఇటీవల పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. ఇదే జైల్లో లై డిటెక్టర్ పరీక్ష చేయగా.. అన్నీ పొంతనలేని సమాధానం చెప్పినట్లు సమాచారం తాను ఫెసిలిటీ సెమినార్ హాల్‌కు చేరుకున్నప్పుడు బాధితురాలు అప్పటికే మృతి చెంది ఉందని, భయంతో అక్కడి నుంచి పారిపోయానని లై డిటెక్టర్ పరీక్షలో పేర్కొన్నాడు. అంతేకాక అత్యాచారం, హత్య కేసులో తాను నిర్దోషినని పాలిగ్రాఫ్ టెస్ట్‌లో చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసింది. లై డిటెక్టర్ పరీక్షలో ఇదే విధంగా తప్పుడు, నమ్మశక్యం కాని సమాధానాలను అనేకం చెప్పాడు. ఈ పరీక్ష చేసేటప్పుడు సంజయ్ రాయ్ నిరుత్సాహంగా, ఆందోళనగా కనిపించాడని, కావాలనే కొందరు తనను ఈ కేసులో ఇరికించారని చెప్పుకొచ్చాడు. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.

మరోవైపు కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న వెలుగు చూసిన వైద్యురాలి హత్యాచార కేసులో.. ఆ మరుసటి రోజే కోల్‌కతా పోలీసులు సంజయ్ రాయ్‌ను అరెస్ట్ చేశారు. అప్పుడు అత్యాచారం ,హత్య చేసినట్లు సంజయ్ రాయ్ నేరం అంగీకరించాడు. ఘటన సమయంలో ప్రతీ నిమిషం చోటుచేసుకున్న పరిణామాలను పూసగుచ్చినట్లు వివరించాడని, అతడిలో పశ్చాత్తాపమే కన్పించలేదని కేసు దర్యాప్తులో పాల్గొన్న సీబీఐ అధికారులు చెప్పారు. అయితే తాజాగా తనను ఇరికించారని, నిర్దోషినని కన్నీటి పర్యంతం అవడం పలు అనుమానాలకు తావిస్తుంది. పైగా గత వారం శుక్రవారం సీల్దాలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు కూడా ఇవే మాటలు చెప్పాడు. అంతేకాకుండా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి లై డిటెక్ట్ పరీక్షకు కూడా సమ్మతిస్తున్నట్లు చెప్పాడు.

ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ పరిశోధకులను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాడని, నేరం జరిగినప్పుడు ఆస్పత్రిలో ఉన్న అతని ముఖానికి గాయాలు ఎలా తగిలాయో చెప్పమని అడిగినప్పుడు మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వలేనని ఓ అధికారి తెలిపారు. అందుకే అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆసుపత్రిలోని సెమినార్ హాల్‌లో మహిళ శవమై కనిపించిన వైద్యురాలి పోస్టుమార్టం రిపోర్టులో లైంగిక వేధింపులు, ఆమె శరీరంపై ప్రైవేట్ భాగాలతో సహా 25 గాయాలు ఉన్నట్లు వెల్లడైంది. ఆగస్ట్ 9 తెల్లవారుజామున 4.03 గంటలకు సంజయ్ రాయ్ సెమినార్ హాల్‌లోకి వెళ్లడాన్ని పోలీసులు సీసీటీవీ కెమెరాల్లో చూశారు. నేరస్థలంలో అతని బ్లూటూత్ హెడ్‌సెట్‌ను కూడా కనుగొన్నారు. ఇక సంజయ్ రాయ్ మానసిక విశ్లేషణ ప్రొఫైలింగ్ పరీక్షించగా.. అతడు పోర్నోగ్రఫీకి విపరీతంగా బానిసైనట్లు వెల్లడించింది. అతడిలో జంతు ప్రవృత్తి ఉన్నట్లు గుర్తించారు.



# అనకాపల్లిలో ఘనంగా మదర్ థెరిస్సా 115 వ జయంతి వేడుకలు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు బల్లా నాగ భూషణం ఆధ్వర్యములో పట్టణములోగల కన్యకా పరమేశ్వరి దేవా లయము జంక్షన్ లో గల భారత రత్న " మదర్ థెరిస్సా విగ్రహము " వద్ద మదర్ థెరిస్సా 115 వ జయంతి వేడుకలను ఘనముగ నిర్వహించారు.ఈ కార్యక్రమములో భాగముగ భారత రత్న మదర్ థెరిస్సా విగ్రహానికి ముఖ్య అతిధి పట్టణ మహిళ పో లీ స్ స్టేషన్ ఎస్సై పి.రాములమ్మ పూలమాల వేసి ఘన నివాళి లర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి రాములమ్మ మాట్లాడుతూ మదర్ థెరిస్సా దేశం లో ఎన్నో సేవా ట్రస్ట్ లను స్థాపించి ఎన్నో లక్షలమంది అన్నార్తులకు, అభాగ్యులకు, కుష్టు రోగులకు విశేష మైన సేవలు అందించిన గొప్ప మహనీయ వ్యక్తి యని అటువంటి గొప్ప సేవలు అందించిన మానవతా మూర్తి మదర్ థెరిస్సా కు మన భారత ప్రభుత్వము ఆమె సేవ లను గుర్తించి " అత్యున్నత భారత రత్న " పురస్కారము ను ఇచ్చి గౌరవించడం జరిగిందని అన్నారు.

సంస్థ అధ్యక్షులు బల్లా నాగ భూషణం మాట్లాడుతూ " ప్రార్థించే పెదవుల కన్నా ... సాయము చేసే చేతులు మిన్న ' అన్న మానవతా మూర్తి మదర్ థెరిస్సా ఆశయస్ఫూర్తితో ప్రతీ ఒక్కరు మనవంతు మన సేవలను అభాగ్యులకు, అన్నార్తులకు, దారిద్ర్య రేఖకు దిగువ నున్న నిరు పేదలకు మనకు తో చిన సహాయాన్నిఅందించి ఆదు కోవాలని తెలియ జేసారు.అందరికీ స్వీట్లు పంచి పెట్టారు.కార్యదర్శి విన్నకోట నీలేష్ గుప్తా, ఉపాధ్యక్షులు పట్నాల క్రిష్ణ మోహన్, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వర రావు,సభ్యులు ఉడా నాగేంద్రరావు, ఎమ్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పరవాడ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్ -111 లో గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులలో ముగ్గురు కార్మికులు జార?ండ్ వాసులుకాగా, ఒకరు విజయనగరం జిల్లాకు చెందినవారిగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.అదే రోజు చికిత్స పొందుతూ ఒకరు మరణించగా, 22 సంవత్సరాల వయస్సు గల రోయ అంగిరియా చికిత్స పొందుతూ తేదీ 24-8-24 తెల్లవారుజామున మరణించగా, 21 సంవత్సరాల వయస్సు గల లాల్ సింగ్ పుర్తి తేదీ 25-8-24 రాత్రి 8-15 గంటల సమయంలో మరణించారని తెలిపారు. వీరిద్దరూ జార్ఖండ్ వాసులని, వారి కుటుంబ సభ్యులకు, ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను తేదీ 25-8-24న అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా విజయనగరం జిల్లా వాసి 35 సంవత్సరముల వయస్సు గల కె. సూర్యనారాయణ ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేటి ఉదయం (తేదీ 26-8-24) 6-50 గంటలకు మరణించారని అన్నారు. వీరి కుటుంబ సభ్యులకు (తేదీ 27-8-24) కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెక్కును అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.

# అనాథ, పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి ఆమె: జగన్



దయ, వాత్సల్యానికి మారుపేరుగా నిలిచిన మదర్ థెరిసా జయంతి నేడు. ఈ సందర్భంగా ఆ మహెూనీయురాలికి మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నట్టు ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తెలిపారు.

పేద ప్రజలు, రోగ పీడితులు, కుష్టు వ్యాధిగ్రస్తులు, అనాథ పిల్లలే తన ఆస్తిగా భావించి... వారందరినీ అక్కున చేర్చుకున్న మానవతామూర్తి మదర్ థెరిసా అని కీర్తించారు. ఎంతోమంది అనాథలు, అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అంతేకాకుండా... అనాథ, పేద పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహెూన్నత వ్యక్తి ఆమె అని అభివర్ణించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నగరంలోని నిర్మల్ హృదయ్ భవన్ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేలా వారికి సహాయ సహకారాలు అందించామని జగన్ వెల్లడించారు. ఆ భవనం కాంప్లెక్స్ ను ఆనాడు తానే ప్రారంభించానని, అందుకు ఎంతో సంతోషిస్తున్నానని తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను కూడా జగన్ పంచుకున్నారు.

# హాస్టల్స్, మెస్‌లను తనిఖీ చేసిన అధికారులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం హాస్టల్స్, మెస్‌లను ఏయూ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహ రావు, ఎం.వి.ఆర్ రాజు, చీఫ్ వార్డెన్‌లు ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య కె.రమేష్ బాబులు ముందుగా మెస్‌లలతో భోజన నాణ్యత స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే టిఫిన్‌ను స్వయంగా రుచిచూసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అదించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థుల హాస్టల్‌లో తనిఖీ చేశారు. విద్యార్థులకు వసతి కల్పిస్తున్న విధానం ప్రత్యక్షంగా గమనించారు.

# హరేకృష్ణ సత్సంగ ఆశ్రమంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): హరేకృష్ణ సత్సంగ ఆశ్రమం, పట్నంలోని బైపాస్ రోడ్డు సమీపంలో డైట్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈఉత్సవములో యువతి యువకులందరూ ఈ ఉత్సవములో ఆనందోత్సవాన్ని పొందారని మందిర అధ్యక్షులు: శ్రీమాన్ దుర్లభ కృష్ణ ప్రేమదాస్ తెలిపారు. చిన్నారులు కృష్ణ వేషధారణలో అలరించడమే కాకుండా కొంతమంది భగవద్గీత శ్లోకాలను అనర్గళంగా చెప్పారు. కోలాట నృత్య ప్రదర్శన అలాగే ఆగష్టు 26సోమవారం మహా అభిషేకం, పంచామృత, మహాకలశాభిషేకం, తులసీ పూజ, సంధ్యా ఆరతి, శ్రీ కృష్ణ లీలామృతం ప్రవచనం, సాంస్కృతిక కార్యక్రమములు, కృష్ణ జన్మాష్టమి కాంపిటేషన్స్ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రదానం, పవళింపు సేవ, శ్రీల ప్రభుపాదులు వాం ఆవిర్భావం మహా అన్నప్రసాద వితరణ రెండో రోజు కార్యక్రమాల్లోగురు పూజ, భాగవత ప్రవచనం, బాల గోపాలుడి ఊంజల సేవ మరియు సాంస్కృతిక కార్యక్రమములు, శ్రీ కృష్ణ లీలామృతం ప్రవచనం, శ్రీ రాధా గిరిధారి భగవానునికి పంచామృత, ఫలరస మరియు మహా కలశాభిషేకం పట్నంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న నగర మేయర్ దంపతులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణతత్వాన్ని మనందరం అర్థం చేసుకోవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. సోమవారం మేయర్ దంపతులు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీహరిపురం పవన్ పుత్ర నగరంలోనూ మల్కాపురం వెంకన్నపాలెం , గొల్ల వీధి తదితర ప్రాంతాలలో శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా నగర్ మేయర్ దంపతులు మాట్లాడుతూ కృష్ణ తత్వాన్ని మనందరం అర్థం చేసుకోవాలని, కన్నయ్య లీలలు అమోఘమని, గోకుల కృష్ణుడి వేడుకల్లో పాల్గొనడం ఎంతో స్ఫూర్తినిస్తుందని, శ్రీకృష్ణ జన్మ సందర్భంగా నగరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు మేయర్ దంపతులు తెలిపారు.

# కోలాహలం గా కృష్ణాష్టమి వేడుకలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా భీమిలి మండలం కృష్ణంరాజు పేట రామాలయం లో శీకృష్ణ వేషాధారణ పోటీలు కోలాహలం గా జరిగాయి.గుడిలోవ విజ్ఞాన్ విహార ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ విశాఖ జిల్లా కార్యదర్శి గాడు వెంకట నారాయణ ప్రత్యక్ష నిర్వహణ లో జరిగిన పోటీలను పశు గణాభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షులు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు ప్రారంభించారు.కార్యక్రమం లో పాల్గొన్న సుమారు 50 మంది చిన్నారులు కృష్ణ వేషధారణలో అలరించారు. చిన్నారులు రాధా కృష్ణులు, గోపికలు గా హావభావాలను ప్రదర్శించి ఆహుతులను మంత్ర ముగ్దులను చేసారు. ముఖ్యం గా చిన్నారులచే జాలువారిన శ్లోకాలు వర్ణణాతీతం. అనంతరం న్యాయ నిర్ణేతలు ప్రధమ, ద్వితీయ, తృతీయ వర్గాలనుండి విజేతలను ప్రకటించివారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గాడు తాతినాయుడు, జి ఎల్లయ్య, మజ్జి వెంకటరావు, నీలాపు సూర్యనారాయణ, కేబుల్ వెంకట రావు, విజ్ఞాన్ విహార కు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ శ్రీ శారదా పీఠంలో కృష్ణాష్టమి వేడుకలు





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహస్వామి వారి ఆదేశానుసారం, విశాఖ శ్రీ శారదా పీఠంలో కృష్ణాష్టమి వేడుకలను ఎంతో వైభవంగా, భక్తి పారవశ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఉదయం శ్రీ కృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు శాస్త్రోకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠ ప్రాంగణం వేద మంత్రాలతో మార్మోగి భక్తుల మనసులను పులకరింప జేసింది. పూజ అనంతరం, భక్తులు భగవద్గీత గానామృతం లో పాల్గొన్నారు. జన్మాష్టమి సందర్భంగా కృష్ణుడికి ఎంతో ఇష్టమైన ప్రత్యక్ష గో పూజ నిర్వహించారు, దీనిలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులే స్వయంగా గోమాతకు పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీ హరిహర కోలాట బృందం, సుజాతనగర్ వారిచే నిర్వహించిన కోలాటం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. అనంతరం ఉట్టి కొట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. కృష్ణుడు మరియు గోపికల వేషధారణలో చిన్నారులు పాల్గొని సందడి చేశారు. ఉత్సవాల అద్యంతం భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవంతో నిండి, ప్రతి కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.